## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పోందిన'తోలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు

TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక

## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా నూతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబుబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గోండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు · మండల · నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ | సంపుటి : 01 | సంచిక : 74 | ఎడిటర్ :పెనుగొండ సతీష్ | గురువారం 23 అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల 5.00



### తెలంగాణ రవాణా

# చెక్‌పోస్టుల ఎత్తివేత

- సిఎం ఆదేశాలతో తక్షణ చర్యలు
- ఆగమేఘాలమీద రవాణా శాఖ నిర్ణయం
- నంబర్ ప్లేట్ రికగ్నేషన్ అమలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 22 :తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రహదారులపై ఉన్న రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంచలన ఆదేశాలిచ్చారు. దీంతో తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 5 గంటల్లోగా మూసివేతపై పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం రేవంత్ ఆదేశాలతో తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపాలు నిలిపివేయాలని ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆకస్మిక, తక్షణ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బందిని వెంటనే వేరే బాధ్యతల్లో వినియోగించు కోవాలని ఉత్తర్వులు ఇచ్చారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని, చెక్ పోస్టుల వద్ద బోర్డులు, బ్యారికేడ్లు, తొలగించాలని డీటీవోలకు సూచించారు. అలాగే చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను డీటీవో కార్యాలయాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలని హుకుం జారీ చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణాశాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి రవాణా అవుతోంది. కొందరు అధికారులు ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్నారు.

రాష్ట్రంలోని రవాణాశాఖ చెక్‌పోస్టులను రద్దు చేస్తూ జులై ఆఖరి వారంలోనే రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. నెలరోజులు ఆలస్యంగా జీఓ జారీ అయ్యింది. ఉత్తర్వులు వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెక్‌పోస్టులను ఇంకా తొలగించలేదు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక చెక్‌పోస్టుల అవసరం దాదాపుగా తగ్గింది. కేంద్రం సూచనల మేరకు దేశంలోని అనేక రాష్ట్రాలుసంవత్సరాల క్రితమే చెక్‌పోస్టులను రద్దు చేశాయి. కానీ తెలంగాణలో కొనసాగుతున్నాయి. ఏడాదిన్నర క్రితమే తెలంగాణలో చెక్‌పోస్టుల రద్దుకు రవాణాశాఖ నిర్ణయం తీసుకున్నా.. కొందరు అధికారుల బలమైన ఒత్తిళ్ల కారణంగా ఇన్నాళ్లు ఆ నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు రెండు నెలల క్రితం జీఓ జారీ అయినా అవినీతి అధికారుల తీరు మారలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు

2లో

### రెండేళ్లలో ఉస్మానియా

# ఆస్పత్రి పూర్తి

- ఆధునిక పద్దతుల్లో అవసరాల మేరకు నిర్మాణాలు
- ఆస్పత్రికి అసవరమైన వైద్య పరికారలు సిద్దం చేయాలి
- ప్రజలకు ఇబ్బంది లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 22 : గోషామహల్ వద్ద చేపట్టిన ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశింలచారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై

2లో



# నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

- బిసి రిజర్వేషన్లు..స్థానిక ఎన్నికలపై చర్చ
- కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 22 : తెలంగాణ మంత్రి వర్గంసీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాయలంలో సమావేశం కానుంది. మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కేబినెట్ చర్చించనుంది. దీంతో ఇటీవల భేటీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధన ఆర్డినెన్సుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అలాగే, ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ పనులు, ఎస్ఆర్ఎస్‌పి రెండో దశకు రాంరెడ్డి దామోదర

2లో

### రవాణాశాఖలో

# ఎఐ సాంకేతికత అమలు

- షోరూముల్లోనే వాహన రిజిస్ట్రేషన్ల పరిశీలన
- ఢిల్లీ కాలుష్యం దృష్ట్యా హైదరాబాద్‌పై ప్రత్యేక దృష్టి
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 22 : దిల్లీలో కాలుష్యం ఎలా ఉందో అందరం చూస్తూనే ఉన్నామని.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ప్రణాళికలు చేపట్టినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రవాణాశాఖ కార్యాలయాల్లో మధ్యవర్తులు లేకుండా చేస్తాం. ఈ శాఖలో ఏఐ వినియోగాన్ని మరింత పెంచాలని నిర్ణయించాం. ఎలక్ట్రిక్ వాహనాలపై రూ.577 కోట్ల పన్ను మినహాయింపు ఇచ్చాం. దీంతో ఆ వాహనాల విక్రయాలు 0.03 శాతం నుంచి 1.30 శాతానికి పెరిగాయి. వాహన సారథి పోర్టల్‌ను పూర్తిగా అందుబాటులోకి తెచ్చాం. రాష్ట్రంలో వాహనాల సంఖ్య 1.70 కోట్లకు చేరింది. షోరూమ్‌లోనే వాహనాల రిజిస్ట్రేషన్ చేసే అంశంపై ఆలోచన చేస్తున్నాం. ప్రజలు సహకరిస్తేనే.. ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందని మంత్రి పొన్నం అన్నారు. ఇకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టులను తక్షణమే మూసివేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్టీఏ చెక్ పోస్టుల రద్దు చాలా

2లో

### బకాయిలు అడిగితే

# బ్లాక్‌మెయిల్ చేసినట్లా..?

- దౌర్భగ్యస్థితి కాంగ్రెస్ సర్కారు
- బండిసంజయ్ ఫైర్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 22 : పెండింగ్ బకాయిలు అడిగితే బ్లాక్ మెయిల్ లాగా సీఎం రేవంత్‌రెడ్డి ఫీల్ అవుతున్నారని, కనీసం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇతరత్రా పెండింగ్ బిల్లులు చెల్లించలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు ఉన్నదని కేంద్రమంత్రి బండిసంజయ్ ఫైర్ అయ్యారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలరాస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. బకాయిలు చెల్లించాల్సిందే అంటూ పట్టుబడిన బండి సంజయ్.. ప్రభుత్వానికి పలు అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులతో బ్లాక్ మెయిల్ చేస్తారా? విద్యార్థులు, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటమాడతారా? బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా? కమీషన్లు రావనే సాకుతో బకాయిలు చెల్లించడం లేదా? అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా? పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి? బీహార్ ఎన్నికలకు పైసలు

2లో

# గోండు బెబ్బులి కుమ్రం : కేటీఆర్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 22 : ఆదివాసీ యోధుడు.. తిరుగుబాటు వీరుడు.. గోండు బెబ్బులి కుమ్రం (కొమురం) భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళులర్పించారు. బీఆర్ఎస్ హయాంలో, కేసీఆర్ నేతృత్వంలో కుమ్రం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే స్ఫూర్తిగా పాలన అందించామని గుర్తుచేశారు. వారి ఆశయాల సాధన దిశగా పయనించామని తెలిపారు. ఎస్టీ గురుకులాలు, కాలేజీల సంఖ్య పెంచడం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందించడం, సీఎంఎస్టీఈఐ స్కీం ద్వారా గిరిజన

2లో

# హరీశ్‌రావును విమర్శిస్తే ఊరుకోం

- ఎన్నికల హామీలు అమలు చేయాలి : గ్యాదరి కిశోర్



(ఆకాంక్ష న్యూస్)


హైదరాబాద్, అక్టోబర్ 22 : హామీలు అమలు చేయడం చేతకాదు గానీ, ప్రతిపక్షాలపైనే విమర్శలు చేయడం చేతనేతదా అని మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాలు విసరడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సొల్లు లక్ష్మణ్, దున్నపోతు అని అన్నా కూడా స్పందించని వ్యక్తి.. ఇవాళ హరీశ్‌రావుకు సవాలు విసరడం సిగ్గుచేటని విమర్శించారు. రాహుల్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన చామల కిరణ్‌కుమార్ రెడ్డి కూడా నీతులు చెబుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గ్యాదరి కిశోర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ కేబినెట్‌లో జరిగిన విషయాలపై మాత్రమే హరీశ్‌రావు మాట్లాడారని తెలిపారు. హరీశ్‌రావు కాలి గోటికి సరిపోని వాళ్లు కూడా సవాలు విసురుతున్నారని

2లో

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

- కోదండరామ్ మద్దతు కోరిన పిసిసి చీఫ్

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 22 : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక నేపథ్యంలో రాజకీయ చర్చలు వేడెక్కాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం తెలంగాణ

2లో

# గాలి మాటలతో ఎంతకాలం మోసం

- మాటలు ఘనం..పాలన ఆచరణలో శూన్యం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 22 : రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలు ఘనంగా ఉన్నప్పటికీ ఆచరణలో మాత్రం శూన్యం అని ఆయన అన్నారు. గాలి మాటలతో ప్రజలను ఎంతకాలం మోసం చేస్తారని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం నియమించిన స్కావెంజర్లకు 9 నెలలుగా

2లో

# బంగాళాఖాతంలో అల్పపీడనం

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 22 : నైరుతి బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడింది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ గురువారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారుతుందని వాతావరణశాఖ పేర్కొంది. ఆ తర్వాత పశ్చిమ-వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ రాబోయే 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బుధవారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్,

2లో

## చర్లపల్లి-దనపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 22 : పండగల సందర్భంలో చర్లపల్లి-దనపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 23, 28తేదీల్లో చర్లపల్లి- దనపూర్(07049)రైళ్లు, 24,29 తేదీల్లో దనపూర్-చర్లపల్లి (07092) రైళ్లు, 26న చర్లపల్లి- దనపూర్ (07049), 27న దనపూర్-చర్లపల్లి (07050)ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు అధికారులు వివరించారు. ఈ ప్రత్యేక రైళ్లు వచ్చి వెళ్లేప్పుడు కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్లార్షా, నాగ్‌పూర్, ఇటార్సీ, జబల్‌పూర్, కట్నీ, మైహర్, సత్నా, ప్రయాగ్‌రాజ్ చౌకి, పండిట్. దీన్ దయాళ్ ఉపాధ్యాయ జంక్షన్, బక్సార్, అరా స్టేషన్‌లలో ఆగుతాయని పేర్కొన్నారు.

## బాలిక కిడ్నాప్, అత్యాచారం కేసులో 32ఏళ్ల జైలు

### - నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

(ఆకాంక్ష న్యూస్)

నల్లగొండ, అక్టోబర్ 22 : పోక్సో కోర్టు సంచలన తీర్పునిచ్చింది. మైనర్‌పై అత్యాచారం కేసులో దోషికి 32యేళ్ల జైలు శిక్ష విధించింది. శిక్షతోపాటు 75వేల రూపాయల జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు ఇంఛార్జ్ జడ్జి రోజారమణి తీర్పును వెలువరించింది. 2022 లో నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జరిగిన బాలిక కిడ్నాప్, అత్యాచారం కేసులో ఈతీర్పునిచ్చింది. వివరాల్లోకి వెళితే.. 2022 సెప్టెంబర్ 20న నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం కు చెందిన బాలిక నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కిడ్నాప్‌నకు గురైంది. పోలీసుల విచారణలో పానగల్ కు చెందిన గురిజాలా చందు ఎత్తుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో చందుపై అదే రోజు నల్లగొండ టూ టౌన్ పీఎస్ లో బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. దఫాలుగా కేసు విచారణ చేపట్టిన నల్లగొండ జిల్లా పోక్సో కోర్టు.. తుది తీర్పును బుధవారం వెలువరించింది. సాక్ష్యాలు విన్న తర్వాత తుది తీర్పు వెల్లడించిన న్యాయమూర్తి రోజారమణి.. నిందితుడు చందూను దోషిగా తేల్చింది.. అతనికి 32ఏళ్ల కారాగార శిక్ష విధించింది. 75వేల రూపాయల జరిమానా తోపాటు బాధితురాలికి రూ. 10 లక్షల పరిహారం ఇవ్వాలని తీర్పునిచ్చింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ వాదనలు వినిపించారు. ఐవోలుగా ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి,డి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రస్తుత ఎస్. హెచ్.ఓ సైదులు, సి.ఐ రాఘవరావు వ్యవహరించారు. లైసెన్ ఆఫీసర్ మల్లికార్జున్, నరేంధర్,సి.డి.ఓ సుమన్, భరోసా లీగల్ ఆఫీసర్ కల్పన ఉన్నారు.

## బంగారం వెండి ధరల్లో దిద్దుబాటు

### - బంగారం 9వేలు.వెండి 7వేల తగ్గుదల

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్22 : రికార్డు ధరలతో ఇటీవల ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు తాజాగా దిగొస్తున్నాయి. హైదరాబాద్‌లో బుధవారం పసిడి ధర భారీగా పడిపోయింది. క్రితం రోజుతో పోలిస్తే దాదాపు రూ.9వేలకు పైగా తగ్గడం గమనార్హం. అటు వెండి ధర కూడా దిగొచ్చింది. బుధవారం సాయంత్రం 5 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 24 గ్రాముల మేలిమి 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,25,250కి పడిపోయింది. 22 క్యారెట్ల ధర రూ.1,14,843గా ఉంది. ఇక వెండి ధర దాదాపు రూ.7వేలు తగ్గింది. నేడు కేజీ వెండి ధర రూ.1,58,000 పలుకుతోంది. వెండి ధర వారం రోజుల్లో దాదాపు రూ.28వేలు తగ్గింది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,022 డాలర్లకు పడిపోయింది. వెండి ధర 47.84 డాలర్లకు చేరింది. ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరిన బంగారం, వెండి లోహాల్లో మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ఇందుకు కారణమని బులియన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## మాగంటి సునీత నామినేషన్ సక్రమమే

### - తిరస్కరించాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన ఇసి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్22 : జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి మాగటి సునీత నామినేషన్ సక్రమంగానే ఉందని ఇసి ధృవీకరించింది. ఆమె నామినేషన్‌పై అభ్యంతరాలను కూడా తోసిపుచ్చింది. జూబ్లీహిల్స్‌లో విజయం సాధించేందుకు అధికార కాంగ్రెస్, సిట్టింగ్ సీట్‌లో మళ్లీ పాగా వేసేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్ హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆమె పిల్లలు సైతం ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ఈ సమయంలో దివంగత నాయకుడు మాగంటి గోపీనాథ్ మొదటి భార్య తనయుడు ప్రద్యుమ్న బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. సునీత, మాగంటి గోపీనాథ్ అసలు భార్యా భర్తలే కాదని ఆరోపించారు. వీరిద్దరూ పెళ్లి చేసుకోలేదని, లివ్ ఇన్ రిలేషన్‌లో ఉన్నారంటూ బాంబ్ పేల్చారు. ఎన్నికల కమిషన్‌కు సునీత ఇచ్చిన అఫిడవిట్‌ను రద్దు చేయాలన్నారు. ఈ మేరకు ఈసీకి ప్రద్యుమ్న వినతి పత్రం అందజేశారు. బుధవారం నాడు ఇదే అంశంపై మీడియాతో మాట్లాడిన ప్రద్యుమ్న.. సునీత మాగంటి గోపీనాథ్ భార్య కాదన్నారు. తన తల్లి మాలినితో గోపీనాథ్‌కు విడాకులు కాలేదని ప్రద్యుమ్న చెప్పుకొచ్చారు. అంతేకాదు.. విడాకులు అవకుండానే గత ఎన్నికల సమయంలోనూ గోపీనాథ్ తన అఫిడవిట్‌లో భార్య స్థానంలో సునీత పేరును పేర్కొన్నట్లు ఆరోపించారు. ఈ అంశంపై ఈసీ చర్యలు తీసుకోవాలని ప్రద్యుమ్న కోరారు. కాగా, ఈ వ్యవహారంపై స్పందించిన ఎలక్షన్ కమిషన్.. మాగంటి గోపీనాథ్‌కు సునీత రెండో భార్య అవునా కాదా అనే విషయాన్ని తేల్చాల్సిన బాధ్యత తమది కాదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారం కోర్టులో తేల్చుకోవాల్సి ఉంటుందని ఎన్నికల సంఘం అధికారులు పేర్కొన్నారు. దీంతో మాగంటి సునీత నామినేషన్‌కు లైన్ క్లియర్ అయ్యింది. అంతేకాదు.. ఆమె వేసిన నామినేషన్లను ఈసీ ఆమోదించింది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

మొదటిపేజీ తరువాయి

వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ పేర్కొంది. గురువారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. శనివారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, హన్మకొండ జిల్లాల్లో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఈ మేరకు వాతావరణశాఖ ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## అమెజాన్‌లో భారీగా ఉద్యోగాల కోత

### రోబోలతో పనిచేసేలా ప్లానింగ్

వాషింగ్టన్, అక్టోబర్ 22 : 2033నాటికి అమెజాన్ ఐదులక్షల మంది ఉద్యోగులను రోబోలతో భర్తీ చేయనుంది. అంతర్గత పత్రాలు, సమీక్షించిన ఇంటర్వ్యూలను ఉదహరిస్తూ జాతీయ మీడియా మంగళవారం ఈ అంశంపై ఒక నివేదికను ప్రచురించింది. 2027 నాటికి యాంత్రీకరణ 1,60,000 అదనపు ఉద్యోగాలను నివారించగలదని సంస్థ విశ్వసిస్తోందని పేర్కొంది. దీంతో అమెజాన్ ఉద్యోగుల నియామకాల వేగాన్ని తగ్గించనుందని నివేదిక తెలిపింది. అమెజాన్ రోబోటిక్స్ బృందం కంపెనీ మొత్తం కార్యకలాపాల్లో 75శాతం యాంత్రీకరణను పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. ఈ చర్య ఇప్పటి నుండి 2027 వరకు సంస్థ 12.6 బిలియన్ డాలర్లు (సుమారు 1105 కోట్లు ) ఆదా చేసేందుకు అనుమతిస్తుంది. వినియోగదారులకు అందించే ఒక్కో వస్తువుపై 30 సెంట్లు ఆదా చేయగలదని పేర్కొంది.

## హరీశ్‌రావును విమర్శిస్తే ఊరుకోం

మొదటిపేజీ తరువాయి

మండిపడ్డారు. అడ్లూరి లక్ష్మణ్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడారని అన్నారు. మంత్రి అడ్లూరిని పట్టుకుని మరో మంత్రి పొన్నం ప్రభాకర్ దున్నపోతు అన్నప్పటికీ స్పందించలేదని అన్నారు. పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలపై గుడికి వెళ్లి ప్రమాణం చేస్తావా అని సవాలు విసిరారు. గజినీ మహ్మద్‌లాగా ఐదుసార్లు పోటీ చేశాక అడ్లూరి లక్ష్మణ్ గెలిచి.. చివరకు మంత్రి అయ్యారని అన్నారు. నియోజకవర్గంలో అడ్లూరి లక్ష్మణ్‌ను సొల్లు లక్ష్మణ్ అని అంటారని.. నువ్వు చెప్పే సొల్లు మేం వినాలా అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరులకు గన్‌మెన్లను ఎందుకు ఇస్తారని ఆమె అడిగారని తెలిపారు. డెక్కన్ సిమెంట్ కమీషన్ల కోసమే గొడవంతా జరిగిందని.. దీనిపై సీఎం పిలిచి సెటిల్‌మెంట్ చేయలేదా అని నిలదీశారు. రోహిన్ రెడ్డి, కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ ఇద్దరూ కలిసి తుపాకీ పెట్టి బెదిరించారని కొండా సురేఖ కుమార్తె చెప్పారని.. ఇంతకు ఆ తుపాకీ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. ఇంత చేస్తున్న మీది దండుపాళ్యం బ్యాచ్ కాకపోతే ఇంకేటని నిలదీశారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి జడ్పీటీసీగా పోటీ చేస్తే వంకాయ గుర్తుపై 100 ఓట్లు వచ్చాయని గ్యాదరి కిశోర్ కుమార్ తెలిపారు. చామల ఒక చీటర్ అని.. రాహుల్ సంతకాన్ని ఫోర్జరీ చేస్తే.. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. వీళ్లంతా ఓటీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు అని.. ఒక్కసారి మాత్రమే గెలిచారని.. మళ్లీ గెలవరని పేర్కొన్నారు.

## గాలి మాటలతో ఎంతకాలం మోసం

మొదటిపేజీ తరువాయి

వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుమాలిన చర్య అని హరీష్ రావు పేర్కొన్నారు. చిన్న ఉద్యోగుల శ్రమను, కష్టాన్ని గౌరవించడం సర్కార్‌కు ఎందుకు సాధ్యం కాకపోతుందో విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ పాలనలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బెనిఫిట్స్ కోసం, స్కావెంజర్లు వేతనాల కోసం నెలలుగా ఎదురుచూస్తూ నరకయాతన అనుభవిస్తున్నారని హరీష్ రావు తెలిపారు. ఈ పరిస్థితి ద్వారా ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగుల హక్కులు మానసికంగా హానికరంగా ఎదురవుతున్నాయని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఉన్నదని ఆయన విమర్శించారు. 'కేసీఆర్ ప్రారంభించిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం నిలిపివేయబడింది. మధ్యాహ్న భోజన పథకం బిల్లులు చెల్లించకుండా, అమలు గాలికి వదిలివేశారు. మీ సొంత శాఖలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతన సమస్యలు కనిపించడం లేదా?' అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఆచరణలో గాలి మాటలకు గురి చేస్తే ఉద్యోగులను మోసం చేయడం అనైతికమని పేర్కొన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం నెలలుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆవేదన వింటే మనస్సు చెలించిపోతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్కావెంజర్ల 9 నెలల పెండింగ్ వేతనాలు కూడా తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి ఆహ్వానించారు. ఈ పరిస్థితి ద్వారా సర్కార్ సొంత మాటల మాయాజాలంలో మిగిలిపోకుండా, ఉద్యోగుల హక్కులను గౌరవించాల్సిన అవసరం ఉందని హరీష్ రావు స్పష్టం చేశారు.

## గోండు బెబ్బులి కుమ్రం : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

బిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం.. కుమ్రం భీమ్ స్ఫూర్తిగా ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ హయాంలో ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీమ్ పేరు పెట్టుకున్నందుకు, జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని ఏర్పాటు చేసినందుకు, హైదరాబాద్ మహానగరంలో కుమ్రం భీమ్ పేరిట ఆదివాసీ భవనాన్ని నిర్మించినందుకు గర్విస్తున్నామన్నారు. అస్తిత్వ పోరాటాలకు ప్రతీకగా నిలిచిన కుమ్రం భీమ్‌కు జోహార్లు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

మొదటిపేజీ తరువాయి

జన సమితి (టీజేఎస్) కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రామ్‌ను కలిశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలన్న అంశంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. కోదండరామ్‌తో జరిగిన సమావేశం అనంతరం టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావంలో కోదండరామ్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆయన నిస్వార్థంగా, నిజాయితీతో రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని గుర్తుచేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలా నిరంకుశంగా మారిందో అందరికీ తెలుసని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఆ పాలన నుంచి విముక్తి కోసం కాంగ్రెస్, టీజేఎస్ సహా ప్రజాసంఘాలన్నీ కలిసి 2023 ఎన్నికల్లో పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో టీజేఎస్ సహకారం ఎంతో విలువైనది. దాన్ని మేము ఎప్పటికీ మరవం,' అని తెలిపారు. ఉద్యోగ నియామక రూపకల్పనలో కోదండరామ్ సలహాలు, సూచనలు ఎంతో విలువైనవని మహేష్ గౌడ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగుతుందని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో యువ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని టీజేఎస్‌ను కోరారు. సీపీఐ, సీపీఎం, ఏఐఎంఐఎం మాదిరిగా టీజేఏసీ మద్దతు కూడా కోరినట్లు తెలిపారు. ఇక బీజేపీ నేతలపై తీవ్రంగా విరుచుకుపడ్డ ఆయన? 'కేంద్రమంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ ఏమి మాట్లాడుతున్నారో తనకే అర్థమవుతున్నదా? మత విద్వేషాలు రెచ్చగొట్టి, సెంటిమెంట్లు రాజేసి లబ్ది పొందాలన్నదే బీజేపీ పన్నాగం,' అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మతవాద శక్తులకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. మిత్రపక్షాలతో ఇచ్చిన మాటను కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

## బకాయిలు అడిగితే బ్లాక్‌మెయిల్ చేసినట్టా..?

మొదటిపేజీ తరువాయి

ఇక్కడి నుండే పంపుతున్నారు కదా? విద్యార్థుల భవిష్యత్తు కోసం బకాయిలు చెల్లించలేరా? ఈసారి తక్షణమే బకాయిలు మొత్తం చెల్లించాల్సిందే.. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవు' అంటూ హెచ్చరించారు. విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి మంత్రులను రోడ్లపై తిరగనీయమని వార్నింగ్ ఇచ్చారు. యాజమాన్యాలూ..... ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులు.. భవిష్యత్తులో ఎవరూ అండగా నిలబడే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలపైనా రోడ్డెక్కడం తథ్యమని వెల్లడించారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నారంటూ బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగా.. ఈరోజు ఉదయం హైదరాబాద్‌లోని నల్లకుంట శంకర్‌మఠ్‌కు చేరుకున్న బండి సంజయ్.. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులను కేంద్రమంత్రి అందుకున్నారు.

## రవాణాశాఖలో ఏఐ సాంకేతికత అమలు

మొదటిపేజీ తరువాయి

పెద్ద నిర్ణయమని పేర్కొన్నారు. చెక్ పోస్టుల విషయంలో మరింత పారదర్శకత తీసుకొస్తామని.. ఇందులో భాగంగానే ప్రస్తుతమున్న ఆర్టీఏ చెక్ పోస్టులను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రతి ఆర్టీఏ కార్యాలయంలో సిమ్యులేటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రవాణా వ్యవస్థలో ఏఐ సేవలు మరింత వినియోగిస్తామని స్పష్టం చేశారు. బుధవారం రవాణా శాఖపై సంబంధిత అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం ఏ విధంగా ఉందో అందరం చూస్తున్నామని.. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రావొద్దని అన్నారు. ప్రజలు సహకరిస్తేనే ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందన్నారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు, ప్రజలు, వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని.. రూల్స్ అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించాలనే లక్ష్యంలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు రాయితీలు ఇస్తున్నామని.. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వాహనాల స్క్రాపింగ్ విషయంలో కొత్త పాలసీ తీసుకొస్తున్నామని చెప్పారు. వాహనాల స్క్రాపింగ్‌ను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు యోచిస్తున్నామన్నారు.

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

మొదటిపేజీ తరువాయి

రెడ్డి పేరు, కాళేశ్వరం పునరుద్ధరణ సహా పలు ప్రాజెక్ట్ పనుల పై మంత్రి వర్గం చర్చించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలపై గురువారం జరిగే సమావేశంలో మంత్రి వర్గం తుది నిర్ణయం తీసుకోనుంది. పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్లాలా? లేదా 42 శాతం రిజర్వేషన్లతో వెళ్లాలా? అనేది దానిపై కేబినెట్ చర్చించనుంది. కాగా ఇప్పటికే ఈ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయనిపుణ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని న్యాయస్థానాల్లో కొట్లాడేందుకు రేవంత్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేందుకు.. ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతకు ఏ పథకం అమలు చేస్తారన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే రాష్ట్ర మంత్రి వర్గం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుదనేది ఆసక్తిగా మారింది.

## రెండేళ్లలో ఉస్మానియా ఆస్పత్రి పూర్తి

మొదటిపేజీ తరువాయి

సీఎం సమీక్షించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పనుల వేగవంతానికి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రానున్న వందేళ్ల అవసరాలకు తగిన సదుపాయాలతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి ఉండాలని.. ఆధునిక వైద్య పరికరాలతో అత్యాధునిక సదుపాయాలు కల్పించాలని వెల్లడించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్మాణ సమీక్ష చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు చేశారు. స్థానికులకు ఇబ్బంది లేకుండా రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ ఆసుపత్రుల పనుల పర్యవేక్షణకు అధికారుల నియామకం జరిగిందన్నారు. వచ్చే జూన్ నాటికి అన్ని మెడికల్ కళాశాలలు, ఆసుపత్రుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ట్రాఫిక్, భద్రతా ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని పోలీసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశానికి సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాసరాజు, శేషాద్రి, సెక్రటరీ మాణిక్ రాజ్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఎంఏ అండ్ యూడీ సెక్రటరీ ఇలంబర్తి, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## తెలంగాణ రవాణా చెక్ పోస్టుల ఎత్తివేత

మొదటిపేజీ తరువాయి

చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టులను ఎత్తివేసిన ప్రభుత్వం వాటి స్థానంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) అనే అడ్వాన్స్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానుంది. ఈ అడ్వాన్స్?డ్ కెమెరా సిస్టమ్ హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో ఉన్న ప్రధాన రవాణా శాఖ ఆఫీస్‌కు అనుసంధానమై ఉంటుంది. దీంతో రవాణా శాఖలో పారదర్శకత స్పష్టంగా కనిపించనున్నది. అయితే, ప్రస్తుతం డ్యూటీ చేస్తున్న సిబ్బందికి కొత్త బాధ్యతలు అప్పగించనున్నారు. ఏ వెహికల్ అయినా కెమెరా కండ్లుగప్పి ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వస్తే.. వాటిని జాతీయ రహదారులపై అడ్డుకొని చర్యలు తీసుకునేందుకు వీలుగా మొబైల్ స్క్వాడ్ లను కూడా రంగంలోకి దింపనున్నారు. ఈ వ్యవస్థపై ముందుగా గూడ్స్ ట్రాన్స్?పోర్ట్ చేసే వాహన యజమానుల అసోషియేషన్ కు ఆర్టీఏ అధికారులు అవగాహన కల్పించ నున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్యాసింజర్ వెహికల్స్‌తో పాటు సరకు రవాణా వాహనాల పర్మిట్లు, మిగిలిన అనుమతులన్నీ ముందే ఆన్ లైన్ లో పొందేలా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుమతుల్లేకుండా లేదా నిబంధనలు ఉల్లంఘించి రాష్ట్రంలోకి ప్రవేశిస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ఇప్పటి వరకు 15 చెక్ పోస్టుల అంతరాష్ట్ర చెక్ పోస్టుల దగ్గర విధుల్లో ఉన్న సుమారు 70 మంది ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇతర సిబ్బందిని ప్రస్తుతం రవాణా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమించనున్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారులపై రవాణా సమస్యలు లేకుండా, సాఫీగా ప్రయాణం జరిగేందుకు వీలుగా చెక్ పోస్టులను ఎత్తేయాలని గతంలోనే కేంద్రం ఆయా రాష్ట్రాలను ఆదేశించింది.

## మంచినీటి సరఫరాకు అంతరాయం

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ఈ రోజు కృష్ణ డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ ఫేజ్ 1కింద ఉన్న రిజర్వాయర్ల పరిధిలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. దీంతో కొన్ని ప్రాంతాల వారు ముఖ్యంగా సైదాబాద్, సంతోష్ నగర్, బొగ్గుల కుంట, నల్ల కుంట వంటి అనేక ప్రాంతాలు నీటి కొరతను ఎదుర్కొనున్నాయి.

## రౌడీషీటర్ వేధింపులతో యువతి ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

కలిసి సోమవారం నాడు కొణిజర్ల మండలం అమ్మపాలెం వెళ్లింది. అక్కడ సుశీలను గమనించిన రౌడీషీటర్ ధరావత్ వినయ్ ఆమె దగ్గరకు వెళ్లాడు. తన కోరిక తీర్చాలని వేధింపులకు దిగాడు. సుశీల ప్రతిఘటించడంతో ఆమెపై దాడికి పాల్పడి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో మనస్తాపం చెందిన సుశీల ఇంటికి వచ్చిన తర్వాత ఉరేసుకుంది. వినయ్ వేధింపుల వల్లే తన భార్య ఆత్మహత్య చేసుకుందని సుశీల భర్త శివకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే సుశీల మృతిపై ఆమె బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సుశీల ఒంటిపై గాయాలు ఉన్నాయని, శవపరీక్షలో వాటిని పరిగణనలోకి తీసుకోలేదని, ఉరేసుకుని మరణించిందని మాత్రమే వైద్యులు చెబుతున్నారని ఆరోపించారు. ఈ కేసును పక్కదారి పట్టిస్తున్నారని ఆందోళనకు దిగారు.

# దౌలాపూర్ గ్రామంలో ఐకమత్యం వెలుగులు

## - నిరుపేద విద్యార్థికి గ్రామస్తుల చేతుల మీదుగా సైకిల్ కానుక



మెదక్,అక్టోబర్22(ఆకాంక్ష) : దీపావళి దీపాలతో పాటు, మానవత్వం వెలిగిన ఘన క్షణం దౌలాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థుల ఐకమత్యం దాతృత్వం చాటిన ఉదంతం అందరినీ కదిలించింది. గ్రామానికి చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి చాకలి చందు ప్రతిరోజూ సుమారు నాలుగు కిలోమీటర్లు నడుచుకుంటూ కుర్తివాడలోని %గ్లానూ% పాఠశాలకు వెళ్లి వస్తుండేవాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉండటంతో సైకిల్ కొనలేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే స్పందించి, అతనికి సైకిల్ కొనిపించేందుకు ముందుకొచ్చారు.ఒకే గంటలో గ్రామంలో చక్కటి ఐకమత్యం కనబరిచారు. దాదాపు 30 మంది గ్రామస్థులు కలసి కేవలం గంటలోనే రూ.6,000 రూపాయలు సమీకరించారు. అదే రోజున సైకిల్ కొనుగోలు చేసి దీపావళి రోజు విద్యార్థి చాకలి చందుకు అందజేశారు. ఆ సైకిల్ అందుకున్న చిన్నారి ముఖంలో వెలిసిన ఆనందం అందరినీ అలరించింది. గ్రామంలోని ప్రతి ఒక్కరి హృదయంలోని దీపం వెలిగితే నిరుపేద ఇంటిలో వెలుగు పరచవచ్చు అన్నట్లు దౌలాపూర్ ప్రజలు నిరూపించారు. ఈ సంఘటనపై గ్రామ పెద్దలు మాట్లాడుతూ.... ఐకమత్యంగా ఉంటే ఎటువంటి సమస్యకైనా పరిష్కారం దొరుకుతుంది. గ్రామం అభివృద్ధి దిశగా సాగాలంటే పరస్పర సహకారం, దాతృత్వం మాదిరిగా ఉండాలని పేర్కొన్నారు.చిన్న విద్యార్థి సంతోషానికి గ్రామం అంతా చప్పట్లతో హర్షం వ్యక్తం చేసింది. ఈ ఉదంతం మానవత్వానికి ప్రతీకగా నిలిచి, గ్రామీణ ఐకమత్యానికి నిదర్శనంగా మారింది. దీపావళి పండుగ సందర్భంగా చాకలి చందు ఇంట్లో వెలిగిన సంతోష దీపం, ప్రతి ఒక్కరి హృదయాల్లోను వెలుగులు నింపింది.


# పోలీస్ అమరవీరుల త్యాగాలకు ఘన నివాళులు

## - పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కోవత్తుల ర్యాలీ




ఓదెల,అక్టోబర్ 22(ఆకాంక్ష) : దేశం కోసం ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం కోవత్తుల ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి హాజరై, అమరవీరుల సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రక్షణ, ప్రజా భద్రత కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టిన అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరవలేనివి. వారు చూపిన ధైర్యం, అంకితభావం ప్రతి పోలీస్ సిబ్బందికి ఆదర్శప్రాయమైనది. మనమంతా వారి మార్గంలో నడిచి ప్రజా సేవలో నిబద్ధతతో ఉండాలని పిలుపునిచ్చారు.తరువాత అమరవీరుల స్మారకార్థం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్సై దీకొండ రమేష్, ఏఎస్ఐ కిషన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, ప్రజా నాయకులు, ఆటో డ్రైవర్లు, యువజన సభ్యులు, విద్యార్థులు పాల్గొని గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ జై హింద్ %–% పోలీస్ అమరవీరులు అమరులు” అంటూ నినాదాలు గుప్పించిన ఈ ర్యాలీ గ్రామమంతా సందడి చేసింది. స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పోలీస్ విభాగానికి గౌరవప్రదంగా నివాళులు అర్పించారు.

# కార్తీక మాసంలో శ్రీ శీలేశ్వర సిద్ధేశ్వర స్వామి ఆలయంలో నిత్య భజన కార్యక్రమం ప్రారంభం



మంథని, అక్టోబర్ 22 (ఆకాంక్ష): పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా మంథని పట్టణంలోని శ్రీ శీలేశ్వర సిద్ధేశ్వర స్వామి ఆలయంలో భక్తి పరవశంతో నిత్య భజన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 22వ తేదీ నుండి నవంబర్ 20వ తేదీ వరకు నెల రోజులపాటు కొనసాగనున్న ఈ భజనోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తి సౌరభం నింపుతున్నారు.ఆలయ నిర్వాహకులు లోకే మనోహర్, లోకే శరత్ తెలిపారు ?? ప్రతిరోజు రాత్రి 7.30 గంటల నుండి 9 గంటల వరకు భజన కార్యక్రమాలు సజీవంగా జరుగుతాయని. ఈ కార్యక్రమాల్లో పట్టణంలోని అన్ని వాడల నుండి భజన మండళ్ల సభ్యులు, భక్తులు పాల్గొని స్వామివారి నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని భక్తిరసమయంగా మారుస్తున్నారని వివరించారు.భజన నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీరంభట్ల నరహరి, నల్లగొండ శ్రీనివాస్, అవధానుల శ్రీనివాస్, కొంజర్ల విష్ణుదాస్, ఆలయ అర్చకులు దాహగం రమేష్ ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్నారు. కార్తీక మాసం కాలంలో స్వామివారి అనుగ్రహం పొందేందుకు భక్తులు విస్తృతంగా పాల్గొనాలని వారు కోరారు.కార్తీక మాసంలో భక్తి భావంతో స్వామివారి నామస్మరణలో పాల్గొనడం వల్ల ఆధ్యాత్మిక శాంతి, కుటుంబ సౌఖ్యం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అలంకరణలతో, దీపాలతో కాంతిమయం కావడంతో భక్తులకు పండుగ వాతావరణం నెలకొంది.

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

## - విద్యార్థులకు పోలీస్ శాఖ విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించిన ఎస్సై దీకొండ రమేష్...






ఓదెల,అక్టోబర్ 22(ఆకాంక్ష) : పోలీసు అమరవీరుల స్మరణార్థంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 15 నుండి 21 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించే పోలీసు అమరవీరుల వారోత్సవం (Police Commemoration Week) సందర్భంగా, పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓపెన్ హౌస్ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ విద్యార్థులతో మాట్లాడుతూ ం పోలీస్ శాఖ సమాజ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ సేవలో ఉండే వృత్తిగా పనిచేస్తున్నారని వివరించారు. ఆయన విద్యార్థులకు పోలీస్ చట్టాలు, విధులు, బాధ్యతలు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా నియమాలు గురించి స్పష్టంగా తెలియజేశారు.అలాగే డయల్ 100 సేవ, షీ టీమ్స్, సైబర్ నేరాల నివారణ చర్యలు, పోలీస్ కమ్యూనికేషన్ సిస్టమ్ మరియు ఆధునిక సాంకేతిక పరికరాల వినియోగంపై విద్యార్థులకు వివరించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ఎదుర్కొనే సవాళ్లను వివరించడంతో పాటు, సమాజంలో పోలీసులు చేస్తున్న సేవలను విద్యార్థులు గౌరవించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది విద్యార్థులను పోలీస్ స్టేషన్ లోని విభాగాలను చూపించి, ప్రతి విభాగం ఎలా పనిచేస్తుందో వివరిస్తూ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థులు పోలీస్ వ్యవస్థ గురించి సమగ్రమైన జ్ఞానం పొందినందుకు సంతోషం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ ను ప్రత్యక్షంగా సందర్శించి పోలీసులు ప్రజల రక్షణ కోసం ఎంత కష్టపడుతున్నారో తెలుసుకున్నామని వారు అభిప్రాయపడ్డారు.కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఎస్సై దీకొండ రమేష్ పోలీస్ సేవల గురించి ప్రజల్లో మరింత అవగాహన పెరగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# కేడీసీసీ బ్యాంకు డిపాజిట్ పథకాలపై విస్తృత ప్రచారం

## - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీజీఎం బ్రహ్మానందరావు పిలుపు



మంథని, అక్టోబర్ 22 (ఆకాంక్ష): కరీంనగర్ జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు (కేడీసీసీ) ఆధ్వర్యంలో డిపాజిట్ పథకాలపై అవగాహన సృష్టిస్తూ, ప్రజలను ఆర్థిక భద్రత వైపు మళ్లించే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. మంథని పట్టణంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ బ్యాంకు డిపాజిట్ పథకాల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంకు డీజీఎం బ్రహ్మానందరావు మాట్లాడుతూ సహకార బ్యాంకులో డిపాజిట్లు పెట్టడం పూర్తిగా భద్రమైనదని, ఖాతాదారుల సొమ్ము సురక్షితమని తెలిపారు. ఇతర బ్యాంకులతో పోలిస్తే కేడీసీసీ బ్యాంకు అధిక వడ్డీ రేట్లు అందిస్తున్నదని వివరించారు. 333 రోజుల ఫిక్స్డ్ డిపాజిట్‌పై సాధారణ ఖాతాదారులకు 8 శాతం వడ్డీ, సీనియర్ సిటిజన్లకు, మహిళలకు 8.50 శాతం వడ్డీ రేటు లభిస్తుందని తెలిపారు. ప్రజలు ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.అదనంగా, బ్యాంకు ద్వారా వివిధ రకాల ఋణాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వాటిలో దీర్ఘకాలిక లోన్లు, గోల్డ్ లోన్లు, హౌసింగ్ లోన్లు, విదేశీ విద్యా రుణాలు, మార్టేజ్ లోన్లు, స్వయం సహాయక సంఘాల (%వాుఎ+%), సంయుక్త బాధ్యత సంఘాల (%జీూ+%) రుణాలు, ఇళ్ల రిపేర్లకు, ఇంటీరియర్ డెకరేషన్ కోసం లోన్లు, పీఎంఈజిపి, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ రుణాలు, అలాగే సేరికల్చర్, ఆయిల్ పామ్ తోటల అభివృద్ధికి రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్ ద్వారా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, సురక్ష బీమా వంటి పథకాలను కూడా ఖాతాదారులకు అందజేస్తున్నామని ఆయన వివరించారు. ప్రజలు బ్యాంకు సేవలను వినియోగించుకోవడం ద్వారా ఆర్థిక స్థిరత్వాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు ఇంతియాజ్ అలీ, లోకే రాజశేఖర్, మేనేజర్ ఉదయశ్రీ, డిఈలు సందేబోయిన శ్రీనివాస్, దిలీప్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్లు మాచిడి శ్రీనివాస్, పోతరాజు సతీష్ కుమార్, బూడిద వసంత, కీర్తన, లాస్య, బ్యాంకు సిబ్బంది మహేందర్, అమరేందర్, మహేశ్వరి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, దుబ్బాక సదాశివ్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, పైడాకుల రాకేష్, గుడెల్లి మధుమోహన్, మోతుకూరి శేఖర్, రాగం అశోక్ తదితరులు పాల్గొన్నారు.కేడీసీసీ బ్యాంకు ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ సహకార వ్యవస్థలో ప్రగతికి దారితీస్తోందని అధికారులు పేర్కొన్నారు.

# వైద్యం వికటించి 18 నెలల పసిపాప మృతి

## - తల్లిదండ్రుల ఆవేదన







పెద్దపల్లి, అక్టోబర్ 22 (ఆకాంక్ష): పెద్దపల్లి పట్టణంలో చోటుచేసుకున్న హృదయ విదారక ఘటన ఒక చిన్నారి ప్రాణాన్ని బలిగొంది. వైద్యం వికటించడంతో కేవలం 18 నెలల పసిపాప ప్రాణాలు కోల్పోయిన ఘటనపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే, ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన గుర్రాల శ్రీనివాస్, తారక దంపతుల పాప అభిజ్ఞ (18 నెలలు)కి మంగళవారం సాయంత్రం జ్వరం రావడంతో తల్లిదండ్రులు ఆమెను పెద్దపల్లి పట్టణంలోని శ్రీనిక హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ విధులు నిర్వర్తిస్తున్న వైద్యుడు పాపకు సెలైన్ తో పాటు ఇంజెక్షన్ ఇవ్వడంతో పాటు కొన్ని మందులు రాసి ఇంటికి పంపించాడని తల్లిదండ్రులు తెలిపారు.ఇంటికి చేరిన కొద్ది సేపటికే పాప ఆరోగ్యం క్షీణించగా మళ్లీ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు డ్యూటీ వైద్యులు నిర్ధారించారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. “హెవీ డోస్ ఇంజెక్షన్ వలన మా పాప చనిపోయింది” అంటూ తల్లిదండ్రులు ఆరోపించారు.చిన్నారి మరణం పై పెద్దపల్లి పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పాప మృతదేహం చుట్టూ తల్లిదండ్రుల రోదనలు హృదయాలను పిండేశాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్‌రావు, సిబ్బందితో కలిసి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మోర్గ్‌కు తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వైద్య నిర్లక్ష్యమా? లేక పాప ఆరోగ్యం లోపమే కారణమా? అనే దానిపై పూర్తి వివరాలు వెలుగు చూడాల్సి ఉంది.పాప మృతిపై గ్రామస్తులు, బంధువులు ఆసుపత్రి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనతో పెద్దపల్లి పట్టణంలో ఒక్కసారిగా దిగ్భ్రాంతి నెలకొంది.

# వరంగల్ జిల్లాలో ఏసీబీ అధికారుల పేరుతో ఘరానా మోసం!

## - ఆర్టీఏ అధికారుల నుంచి రూ.10.20 లక్షలు కాజేసిన దుండగులు




(ఆకాంక్ష న్యూస్): తెలంగాణ స్టేట్ పేరు కే సతీష్ కుమార్ వరంగల్ జిల్లా: అక్టోబర్ 22: ప్రభుత్వ ఉద్యోగులే లక్ష్యం గా కొత్త తరహా మోసాలు వెలుగు లోకి వస్తున్నాయి. తాజాగా ఏసీబీ అధికారులమని నమ్మించి.. వరంగల్ ఆర్టీఏ అధికారుల నుంచి ఏకంగా రూ.10.20 లక్షలు కాజేశారు. దుండగులు ఇటీవల జరిగిన ఈ ఘటన వరంగల్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. కొద్ది రోజుల క్రితం వరంగల్ ఆర్టీఏ కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించి, అవినీతికి సంబంధించిన కొన్ని అంశాలను గుర్తించారు. ఈ తనిఖీల గురించి తెలుసుకున్న కేటుగాళ్లు.. హలో నేను ఏసీబీ డిఎస్పి ని మాట్లాడుతున్నా. మీరు లంచం బాగా తీసుకుంటు న్నరట మీ మీద మాకు ఫిర్యాదు వచ్చింది సెటిల్మెంట్ చేసుకోండి అర్జెంటుగా డబ్బులు ఆన్లైన్లో అకౌంట్ కు పంపించండి అంటూ ఓ అగంతకుడు వరంగల్ జిల్లాలో ఇద్దరు అధికారు లకు ఫోన్లు చేశాడు. అవినీతి కేసులో అరెస్టు కాకుండా ఉండాలంటే.. తాము అడిగినంత డబ్బు చెల్లించాలని ఆర్టీఏ అధికా రులను బెదిరించారు. ఆందోళన చెందిన ఆర్టీఏ అధికారులు .. దుండగులకు దశలవారీగా రూ.10. 20 లక్షలు చెల్లించారు.

### పనుల కోసం పొలానికి వెళితే....

# పొలంలో రౌడీషీటర్ లైంగిక వేధింపులు

## మనస్తాపం చెంది వివాహిత ఆత్మహత్య



ఖమ్మం,(ఆకాంక్ష న్యూస్): రౌడీ షీటర్ వేధింపులతో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఖమ్మం జిల్లాలో సోమవారం చోటుచేసుకుంది. రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామ పంచాయతీ జగ్యాతండాకు చెందిన బోడ సుశీల(28) పత్తి తీసేందుకు సమీప అమ్మపాలెం గ్రామానికి వెళ్లింది.అక్కడ ధరావత్ వినయ్ అనే వ్యక్తి సుశీల వద్దకు వెళ్లి తన కోరిక తీర్చాలని వేధించాడు. ఆమె ప్రతిఘటించడంతో దాడికి పాల్పడ్డాడు.మనస్తాపం చెందిన బాధితురాలు ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది.మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# కోటా రాములు మృతదేహానికి ఘన నివాళి

## - కుటుంబానికి అండగా ఉంటామని హామీ



నరసింహ ఏన్కూరు,(ఆకాంక్ష న్యూస్) :మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామానికి చెందిన కోటా రాములు మృతి పట్ల సంతాపం వ్యక్తమైంది. ఆయన మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్, సీఐటీయూ మాజీ మండల అధ్యక్షులు గుడ్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కోటా రాములు బుధవారం ఉదయం ఖమ్మం వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే గుడ్ల వెంకటేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుగ్గిరాల ముత్తమ్మ, గుడ్ల రాము, ఎలుగోటి అశోక్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, కూరపాటి మధు, కానూరు బిక్షం, మోదుగు కాంతారావు, మోదుగు వెంకన్న, కోట మహేష్, సతీష్, మొగుసూరి లక్ష్మీనారాయణ, మొగుసూరి సుదర్శన్, ఉపేందర్, నరసింహారావు, వంకాయల కృష్ణ, ఏల్పుల గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క చదువు మాత్రమే గౌరవాన్ని ఇస్తుంది

## -డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి,(ఆకాంక్ష న్యూస్) : వనపర్తి జిల్లా యువత పట్టుదలతో కష్టపడి చదవడంతో పాటు గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్ష ఉంటే తప్పకుండా విజయం సాధిస్తారని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి మండలం రాజపేట గ్రామానికి చెందిన లక్ష్మయ్య %ల% ఈశ్వరమ్మ ల కొడుకు మోహన్ కుమార్ నీట్ పరీక్ష లో 383 మార్కులతో 6000 స్టేట్ ర్యాంక్ తో జయశంకర్ భూపాలపల్లి లో ఎంబిబిఎస్ సీట్ విద్యార్థిని డా. జి. చిన్నారెడ్డి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మోహన్ కుమార్ చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో చదివి ఎంబిబిఎస్ సీటు సాధించడ%శీ% చాల గర్వకారణమన్నారు. పేద కుటుంబంలో జన్మించి ఎంతో కష్టపడి చదివి ఎంబిబిఎస్ లో సీట్ సాధించినందుకు చాల సంతోషకరమని కొనియాడారు. తను ఒక మంచి డాక్టర్ గా గుర్తింపు తెచ్చుకొని వనపర్తి నియోజక వర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు రోహిత్, వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులుఇర్ఫాన్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజిరెడ్డి, వాకిటి బాలరాజ్,కోళ్ల వెంకటేష్, జానంపేట నాగరాజు, రామ్ సింగ్ నాయక్, మన్యం యాదవ్, అబ్దుల్లా,నందిమల్ల రాము, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాల దర్శనానికి ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు

## - కార్తీకమాసం సందర్భంగా భక్తుల కోసం సదుపాయాలు : డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి



ఏన్కూరు (ఆకాంక్ష న్యూస్):కార్తీకమాసం ఆరంభం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా భక్తి వాతావరణం నెలకొంది. ఈ పుణ్య మాసంలో భక్తులు వివిధ పవిత్రక్షేత్రాలకు దైవ దర్శనం కోసం పెద్ద ఎత్తున వెళ్ళే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సర్వీసులను ప్రారంభించింది.బుధవారం ఏన్కూర్ మండల కేంద్రంలో వి.బి.ఓ అధికారి విసనపల్లి శ్యాముల్, ఎస్.కే. రఫీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక పుణ్యక్షేత్రాల యాత్రా సర్వీసులు నడపబడుతున్నాయని తెలిపారు.

**వివరాలు చెబుతూ వారు అన్నారు**

కొత్తగూడెం, పాల్వంచల నుండి అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట వంటి ప్రసిద్ధ పంచారామాల దర్శనానికి సూపర్ లగ్జరీ బస్సు ఈ నెల 26న రాత్రి 9 గంటలకు కొత్తగూడెం డిపో నుండి బయలుదేరుతుంది. అలాగే అన్నవరం దేవస్థానం దర్శనార్థం ప్రత్యేక డీలక్స్ సర్వీస్ కూడా అదే రోజు రాత్రి 9 గంటలకు నడపబడుతుంది.

**టికెట్ ధరలు:**

పంచారామాల యాత్రకు పెద్దలకు రూ.2050/-

పిల్లలకు రూ.1050/-

అన్నవరం సర్వీసుకు పెద్దలకు రూ.730/-

పిల్లలకు రూ.420/-గా నిర్ణయించారని అధికారులు తెలిపారు.

వీటితో భక్తులు సౌకర్యవంతంగా, భద్రంగా దైవ దర్శనం చేసుకునే వీలుంటుందని వారు చెప్పారు.అదనపు సమాచారం కోసం 90103 74644 నంబరును సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

భక్తులు ఈ పవిత్ర కార్తీక మాసంలో ఆర్టీసీ అందిస్తున్న ఈ సదుపాయాన్ని తప్పక వినియోగించుకోవాలని డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు.


# కొమురం భీమ్ స్ఫూర్తి తో ఆదివాసీల రిజర్వేషన్ కోసం ఉద్యమం

## - కోతులగుట్టలో భీమ్ విగ్రహానికి నివాళులు



అక్టోబర్, 22: ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు కొమురం భీమ్ జయంతి సందర్భంగా కొమురం భీమ్ విగ్రహ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో కూనవరం మండలం కోతులగుట్ట గ్రామంలో గల ఆయన విగ్రహానికి కమిటీ సభ్యులు మరియు ఆదివాసీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల హక్కులు, చట్టాలు, రిజర్వేషన్ లు రోజు రోజుకు పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే ఆదివాసులకు 5 వ షెడ్యూల్ ఏరియా లో ఉన్న వంద శాతం ఉద్యోగ రిజర్వేషన్ కుట్ర చేసి తీయించారని , ఇది ముమ్మాటికీ రాజ్యాంగ ఉల్లంఘన అని విమర్శించారు. ఆనాడు కొమురం భీమ్ ఆదివాసీల హక్కుల కోసం నిజాం ప్రభుత్వం మరియు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమించారని అలాంటి మరో ఉద్యమానికి మన ఊర్లో మన ఉద్యోగాలు , మన హక్కులు చట్టాల రక్షణ కోసం ఆదివాసీలు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఆదివాసీ సంఘాల జాతీయ సమన్వయ సభ్యులు మడివి నెహ్రూ, కొమురం భీమ్ విగ్రహ కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు న్యాయవాది మడివి రవితేజ, ఆదివాసీ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు తుష్టి జోగారావు,ఉయిక రాంప్రసాద్, బేతి ముత్తయ్య, చిచ్చడి చంద్రరావు, వేక లెనిన్, పాయం లక్ష్మణ రావు,కుంజా శ్రీను, చిచ్చడి రాము, తుష్టి రవి తదితరులు పాల్గొన్నారు.

# భజన వల్ల మనసు, నాడీవ్యవస్థ ఉత్తేజితమవుతాయి





(ఆకాంక్షన్యూస్) సామూహికంగా భగవన్నామావళిని లయబద్ధంగా గొంతు కలిపినపుడు మనసు అలౌకిక ఆనందంలో తేలుతుంది. పదిమందితో కలిసినపుడు తాత్కాలికంగా సమస్యలన్నీ మరచి, భగవంతుని భజించడం వల్ల మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుంది. అలసటను మరచిపోయి నూతన ఉత్తేజం పొంది ఉత్సాహవంతులు అవుతారు.పాటలకు అనుగుణంగా తాళం వేయడం, పాడే వారితో గొంతు కలిపి, భక్తిపారవశ్యంలో ఓలలాడటం ద్వారా మానసికానందంలో మునిగి తేలుతారు.భజనవల్ల హృదయస్పందన బాగుంటుంది. గుండె పనితీరు మెరుగుపడుతుంది. దురాలోచనలు దూరమై, చైతన్యం పెరుగుతుంది. రెండుచేతులూ కలవడం వల్ల నాడులు ఉత్తేజమవుతాయి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. క్రమపద్ధతిలో సాగే శృతిలయల వల్ల ఆల్ఫా, తీటా, డెల్టా తరంగాలు విడుదలవుతాయి. శరీరం విశ్రాంతి స్థితిలోకి వెళుతుంది. మనసుకు ఎంతో ఉపశమనం కలుగుతుంది. ??



# మేఘున్న అభయ హస్తం

పెబ్బేరు,(ఆకాంక్ష న్యూస్) : తోమాలపల్లి గ్రామానికి చెందిన ఎరుకలి శాంతన్న అనారోగ్యం తో బాధపడుతూ హైదరాబాద్ లో చనిపోవడం జరిగింది. అట్టి వ్యక్తి కి దహన సంస్కారాల నిమిత్తం తోమాలపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు గౌరవ %మీరా% మేఘారెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లగా వారి ఆదేశాల మేరకు మేఘన అభయ హస్తం కింద మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ గారి చేతుల మీదుగా 5000/- వేల రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తో మాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, గ్రామ అధ్యక్షులు బోరింగ్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు రంగన్న యాదవ్, చంటి (మొగులన్న), ముష్టి శ్రీనివాసులు, %ఖ%. రాముడు, శ్యామ్ సుందర్, గ్రామ యువజన అధ్యక్షులు జి.శివ కుమార్, ఆశోక్, అడివన్న, %+ఖ%. ఆశోక్, చిన్న మనన్న, కొండన్న(సర్కారు), బోయ వెంకటయ్య, రాముడు గ్రామప్రజలు పాల్గొనడం జరిగింది





# రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివయ్యకు ప్రత్యేక పూజలు

పెబ్బేరు,(ఆకాంక్ష న్యూస్) : కార్తీక మాసం రాగానే దేశంలో ఉన్న శివాలయాలు కిటకిటలాడుతాయి. కార్తీక మాసం శివుడికి ఎంతో ప్రీతి అని... కార్తీక మాసం లో శివుడికి అభిషేకాలు, అష్టోత్తరాలు, ఆకాశదీపం, శివపార్వతుల కళ్యాణం వివిధ కార్యక్రమాలు చేపడుతుంటారు. అందులో భాగంగానే వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం మొదటిరోజు తెల్లవారుజామున రామలింగేశ్వరునికి అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అలంకరణ అనంతరం స్వామికి అష్టోత్తరాలు, ఆకాశదీపంతో ప్రత్యేక మంగళ హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, శివ భక్తులు పాల్గొన్నారు.




# నడి ఊరిలో 11 కెవి విద్యుత్తు, తొలగించాలని చెప్పినప్పుడే చెవిలో పెడుతున్న అధికారులు

## - గృహ నిర్మాణం పనులు నిర్వహిస్తున్నగా కార్మికుడికి తీవ్ర గాయాలు

వనపర్తి,(ఆకాంక్ష న్యూస్) : వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం చిలకటోనీపల్లి గ్రామంలో నడి ఊరిలో గృహాలపై వేలాడుతున్న 11 కేవీ విద్యుత్ వైర్లను తొలగించి వేరే మార్గంలో ఏర్పాటు చేయాలని గత ఎన్నికల సమయంలో నాయకులను సంప్రదించగా ఎలక్షన్ అయిపోగానే మొదటి పని ఇదే పెట్టుకుంటామని రేపు మాకు అంటూ సాధారణ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా కాలయాపన చేస్తున్నడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 11 కెవి విద్యుత్తు లైన్ వెంబడి ఉ ండే గృహాల యజమానులు గ్రామపంచాయతీ, విద్యుత్ శాఖలను సంప్రదించగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేస్తే ఏర్పాటు చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలుపగా స్థానిక నాయకులను సంప్రదించగా రేపు అవుతుంది మాప్ అవుతుందని పొంతన లేని మాటలతో సమాధానం ఇవ్వడంతో విస్తూ పోతూ 11 కెవి విద్యుత్ వైర్లకు ఎవరు బలి అవుతారో అనే భయంతో గురవుతున్న గ్రామస్తులు.

**గృహ నిర్మాణ పనులు నిమితమైన కార్మికుడికి విద్యుత్ షాక్ తీవ్ర గాయాలు**

చిలకటోనిపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి కృష్ణయ్య తన సొంత గృహ నిర్మాణంలో బుధవారం రోజు ఇంటి పైకప్పు నిర్మించడానికి ఏర్పాటు చేసిన పనులలో నిమగ్నమైన కార్మికుడికి కాలికి వేలాడు తున్న విద్యుత్ వైర్లు తగిలి కానిమెట్ట గ్రామానికి చెందిన కానాపురం మల్లేష్ అనే కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. 11 కెవి విద్యుత్తు కారణంగా ఇలాంటి ప్రాణా నష్టాలు జరిగే అవకాశాలు ఇప్పటికైనా సంబంధిత అధికారులు

# ఎన్నో రోజుల చీకటికి తెర - వీధి దీపాల ఏర్పాటు పనులు ప్రారంభం






ఏన్కూరు,(ఆకాంక్ష న్యూస్):కొన్ని రోజులుగా చీకటిలో బతుకుతున్న ప్రజలకు చివరికి వెలుగుల రూపంలో ఉపశమనం లభించబోతోంది. ఏన్కూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో పంచాయతీ నిధుల కొరత కారణంగా గత కొంతకాలంగా వీధి దీపాలు పనిచేయక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రాత్రివేళ రాకపోకలు సైతం కష్టంగా మారడంతో గ్రామస్తులు ఎన్నిసార్లు అధికారులను కోరినప్పటికీ నిధుల సమస్యతో పనులు నిలిచిపోయాయి.అయితే తాజాగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని, ఉన్న పరిమిత నిధులతో అయినా ప్రజల సౌకర్యార్థం కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయడం ప్రారంభించారు. ప్రధాన వీధులు, బడుల సమీప ప్రాంతాలు, దేవాలయాల వద్ద, కాలనీలలో దీపాల ఏర్పాటు పనులు వేగంగా జరుగుతున్నాయి. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ, "నిధుల కొరత ఉన్నా ప్రజల అవసరాల దృష్ట్యా ప్రాధాన్యత ఆధారంగా పనులు ప్రారంభించాం. త్వరలోనే అన్ని వీధులలో దీపాలు వెలుగుతాయి," అని తెలిపారు.గ్రామస్తులు ఈ చర్యపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "ఏళ్లుగా చీకట్లో జీవించాం. పిల్లలు రాత్రి పాఠశాల నుంచి వచ్చినప్పుడు భయపడేవారు. ఇప్పుడు వెలుగులు రావడంతో కొంత భద్రతా భావం కలుగుతోంది," అని ఒక గ్రామస్థుడు తెలిపారు.ప్రజల సహకారంతో మరికొన్ని ప్రాంతాల్లో పాత విద్యుత్ స్తంభాలను మారుస్తూ, కొత్త ఎల్ ఈ డి లైట్లు ఏర్పాటు చేయడానికి అధికారులు యోచిస్తున్నారు. గ్రామ అభివృద్ధి దిశగా ఇది ఒక మంచి మొదటిపడిగా భావిస్తున్నారు.

# ఏన్కూర్ మండలంలో పర్యటించిన లకావత్ గిరిబాబు




ఏన్కూరు,(ఆకాంక్ష న్యూస్) అక్టోబర్ 23 :బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు ఏన్కూర్ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రేపల్లెవాడ గ్రామానికి వెళ్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బానోత్ బాలాజీ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.తరువాత గిరిబాబు నాచారం గ్రామానికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చీదర వినోద్ తండ్రి చీదర రామారావు గారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భుక్యా వినోద్ కుమార్, భుక్యా ధర్మా నాయక్, షేక్ బాజీ, షేక్ చాంద్ పాషా, కడియాల సుధాకర్, రాచబంటి వీరభద్రం, శివకృష్ణ, షేక్ యాకుబ్, గుగులోత్ మజీలాల్, దారావత్ శంకర్, షేక్ షరీఫ్, ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ పర్యటనలో గిరిబాబు స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ఘనంగా అష్ఫాఖుల్లా ఖాన్ జయంతి



పెబ్బేరు, (ఆకాంక్ష న్యూస్): అష్ఫాఖుల్లా ఖాన్ జయంతిని పెబ్బేరు చౌరస్త లో బుధవారం ఘనంగా జరుపు కున్నారు. అయన చిత్ర పటానికి పులా మాలలు వేసి ఘననివాళి అర్పించారు ఈ సందర్భంగా రాష్ట్ర అవాజ్ కమిటీ అధ్యక్షులు ఎండీ జబ్బార్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాటములో అష్ఫాఖుల్లా ఖాన్ త్యాగం గురించి వివరించారు. దేశ సమగ్రతకు పాటుపడిన మహనీయుడని, బ్రిటిష్ ప్రభుత్వంనికి వెతిరేకంగా విప్లవ ఉద్యమం చేసిన ఉక్కు. మనిషిగా అభివర్ణించారు.. ఉత్తరప్రదేశ్ లోని షాజ హన్ పూర్ గ్రామం లో జమిందర్,సంపన్న కుటుంబం లో పుట్టిన మహనీయుడు అని ఉన్నత చదువులు చదివి కవిగా చరిత్ర కు ఎక్కరాని పరాయి పాలకులపై వెతిరేకంగా తన కవిత్వం లో రాశారాని విప్లవ ఉద్యమం వైపు ఆకర్షతులై హిందూస్తాన్ రిపేబ్లీ కన్ అసోసియేషన్ లో చేరి కొన్ని పోరాల లో చురుకుగా పాల్గొన్నారాని, వివరించారు. పట్టుదల. విప్లవ్వద్యమం పట్ల నిబద్ధత కలిగిన అయన 27 సంవత్సరాలకే ఉరి కోయ్య లకు ఎక్కారు, ఉరి తడును స్వయంగా తన మెడ లో వేసుకున్న మహా మనిషి అష్ఫాఖుల్లా ఖాన్ గా అభివర్ణించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అవాజ్ కమిటీ కార్యదర్శి ఎండీ పెద్ద ఖాజా,అవాజ్ మండలం కమిటీ అధ్యక్షులు అబ్దుల్ హుస్సేన్,, మాజీ కో అప్షన్ ఎండి ముస్తాక్, ఉపాధ్యక్షులు నిజామోద్దీన్, అర్బబ్, మొహమ్మద్ ఖతల్ భాయ్,పట్టణ అవాజ్ కమిటీ అధ్యక్షులు ఎండీ బద్రుద్దీన్ ఎంఐఎం అధ్యక్షులు ఎండీ అఫ్రొజ్, బాషా ఆర్టీఓ ఏజంట్, అతీఖ్ పాషా, రహుల్ జావీద్, మొయిన్, ఏక్బాల్. ఖాయూమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి ఘన సన్మానం




ఏన్కూరు, (ఆకాంక్ష న్యూస్) అక్టోబర్ 23 :ఏన్కూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన దీరావత్ సందీప్‌ను వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ, "మీడియా ప్రజల వాణి, సమాజానికి అద్దం లాంటిది. ప్రెస్ క్లబ్ కొత్త అధ్యక్షుడు దీరావత్ సందీప్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, పాత్రికేయుల సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆశిస్తున్నాం" అన్నారు.దీరావత్ సందీప్‌ను శాలువాతో సన్మానిస్తూ, ఆయన భవిష్యత్తు బాధ్యతల్లో విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భూక్యా ధర్మ నాయక్, షేక్ బాజీ, రచ్చబండ వీరభద్రం, భూక్యా వినోద్, షేక్ యుకుబ్ పాషా, భూక్యా శంకర్, భూక్యా మాజిలాల్ మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. పాల్గొన్న వారంతా ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అకాల వర్షాలతో రైతు కష్టాలు

## - నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం డిమాండ్




ఏన్కూరు అక్టోబర్ 23 (ఆకాంక్ష న్యూస్) : ఏన్కూరు మండల పరిధిలో అకాల వర్షాల కారణంగా పంటలు తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సిపిఎం మండల బృందం మంగళవారం పలు గ్రామాలలో పంట నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించింది.ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకుడు బానోత్ బాలాజీ మాట్లాడుతూ, ఈ సంవత్సరం కురిసిన అధిక వర్షాల వల్ల ఏన్కూరు మండలంలోని పలు గ్రామాల్లో పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో ఏన్కూరు మండలం మిర్చి ఉత్పత్తిలో ప్రముఖ స్థానం కలిగి ఉన్నా, ఈ అకాల వర్షాలతో మిర్చి పంట కూడా పూర్తిగా నాశనమైందని ఆయన తెలిపారు.రైతులు ఇప్పటికే పెరిగిన ఎరువుల ధరలు, మందుల ఖర్చులతో తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, ప్రకృతి వైపరీత్యాలు మరింత భారంగా మారాయని ఆయన అన్నారు. అయితే, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. "ఎద్దేడిసిన వ్యవసాయం, ఏడ్చిన రైతు ఉ న్నా ప్రభుత్వం స్పందించకపోవడం చరిత్రలో నిందనీయమైంది" అని ఆయన వ్యాఖ్యానించారు. రైతుల బాధలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక పంట నష్టపరిహారం ప్రకటించి, రైతుల జీవితాలను నిలబెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సర్వే కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, రైతు సంఘం మండల అధ్యక్షుడు గుండా సత్యనారాయణ రెడ్డి, పార్టీ మండల కమిటీ సభ్యులు ఎర్రుల రాములు, భూక్య లక్ష్మ, ఇటుకలలేని గంగరాజు, ఎట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో సర్వీసులో ఉన్న టీచర్లకూ టెట్ రాసే అవకాశం

(ఆకాంక్ష న్యూస్) : సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాసేందుకు ప్రస్తుతం పనిచేస్తున్న టీచర్లకూ అవకాశం కల్పించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. 2011కు ముందు టెట్ లేకుండా ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన టీచర్లకూ టెట్ రాసుకునే అవకాశం కల్పిస్తున్నారు. రెండురోజుల్లో టెట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. సర్వీసులో ఉన్న ఉ పాధ్యాయులు ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ పాస్ కావాలని సుప్రీంకోర్టు సెప్టెంబరు 1న తీర్పు వెలువరించింది.





# ఏజెన్సీ ప్రాంతంలో లంబాడీలకు ఏజెన్సీ హక్కులు ఇవ్వరాదు

## - వెంటనే ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి
## - గిరిజనుల మీద దాడులు అక్రమ కేసులు నిలుపుదల చేయాలి
## - కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి
## - నూతన ఉత్తేజంతో మహిళలే ప్రత్యక్ష కార్యచరణకు సిద్ధం

(ఆకాంక్ష న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :అశ్వారావుపేట మండల కేంద్రంలోని గిరిజన భవన్ సోయం గంగులు ప్రాంగణంలో నియోజకవర్గ స్థాయి ఆదివాసి విద్యార్థి ఉద్యోగ మహిళ జనరల్ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఊకె రవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలోని అన్ని మండలాలకు సంబంధించిన జనరల్ సంఘాలు విద్యార్థి సంఘాలు మహిళా సంఘాలు మాజీ ప్రజాప్రతినిధులు ఉద్యోగ సంఘాలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అనేక రకాలైనటువంటి సమస్యల మీద అలాగే తదుపరి ప్రత్యక్ష ఉద్యమంలో పాల్గొనటానికి కార్యచరణ ప్రాక్టికల్ గా అమలు చేయడానికి రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించి ఈ క్రింది విషయాలను ఆమోదించారు. అనంతరం వారు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నటువంటి లంబాడ కమ్యూనిటీకి తక్షణమే ఏజెన్సీ హక్కులు ఇవ్వకూడదని 1/70 చట్టం, పెసా, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, తదితర చట్టాలు కూడా వర్తించకూడదని ఎందుకంటే ఏజెన్సీ ప్రాంతాన్ని ప్రకటించింది 1950లో గుర్తించినటువంటి ఆదివాసీలకు మాత్రమే దక్కాలని కానీ 1976 లో లంబాడీలను ఎస్టీ జాబితాలో కలుపుతాము కాబట్టి లంబాడా వారికి 1950లో చట్టం చేస్తామని ఎక్కడ కూడా లేదని కావున ఏజెన్సీ హక్కులు తక్షణమే వారికి దక్కకుండా షెడ్యూల్ ప్రాంత వాసులకు మాత్రమే దక్కే విధంగా చేయాలని ఆరకమైనటువంటి ఉద్యమ కార్యచరణ త్వరలో గ్రామస్థాయిలో చేయడానికి పూనుకున్నామని దీనిమీద ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వెంటనే సుప్రీం కోర్టుకి నోటీసులకు సమాధానం ప్రభుత్వం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆదివాసీల మీద దాడులు జరుగుతున్నాయని వాటిని వెంటనే నిలుపుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కూడా ఏజెన్సీ ప్రాంతం ఎక్కువగా ఉందని కానీ ఈ ప్రాంతంలో రాజకీయ ప్రభావంతో రకరకాల పేరుతో అధికార పార్టీ అని ప్రభుత్వాధికారులు ఎవరు ఒక బడా బాబులు చెప్పిన మాటలు వింటూ చట్ట ప్రకారంగా ప్రభుత్వ అధికారులు పనిచేయడం లేదని,రాజ్యాంగ మీద ప్రమాణం చేసి వచ్చి ఈరోజు ఎవరైనా రాజకీయ నాయకులు చెబితే పనిచేసే పరిస్థితి నెలకొని ఉన్నదని ఇది తగదని ప్రభుత్వాధికారులు కచ్చితంగా ఎలాంటి ఒత్తిడిలకు తావు లేకుండా చట్ట ప్రకారంగా పేద వారు ఆదివాసీల కోసం పనిచేయాలని వారు కోరారు. ఇటీవల ఏజెన్సీ ప్రాంతంలో భూముల విషయంలో గిరిజనులకు గిరిజనేతరులకు సంబంధించిన టువంటి భూముల విషయాలలో పోలీసులు ఒక వర్గం వారికి మాత్రమే సహకరిస్తూ ఎటువంటి చట్టం ప్రొవిజన్ లేకున్నా అమాయక ఆదివాసీల మీద తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని, ఎవరో నాయకులు చెబితే మాటలు విని వారి ప్రకారంగా నడవడం సబబు కాదని ఆదివాసి సమాజం అంతా గమనిస్తుందని,తదుపరి ప్రత్యక్ష ఉద్యమంలో ఖచ్చితంగా చట్ట విరుద్ధంగా పనిచేసిన ఏ ఒక్క అధికారిని ఏ ఒక్క రాజకీయ నాయకుడిని కానీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, అలాగే అనేక కోర్టులు ఉత్తర్వులు ఇచ్చిన వాటిని అమలు చేసే ఉద్దేశంలో ప్రభుత్వ యంత్రాంగం లేకపోవడం అనేది దురదృష్టకరమని గౌరవ కోర్టు మీద కూడా గౌరవం లేకపోతే కోర్టు ధిక్కరణలు కిందే అవుతుందని వారు డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంత సమస్యల మీద సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని దీని మీద సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు సంబంధించినటువంటి ముఖ్య నాయకులు హాజరై తదుపరి ప్రత్యక్ష కార్యచరణకు తేదీలు ప్రకటిస్తామని వారు ఐదు మండలాలకు సంబంధించినటువంటి సమస్యలు ఒక నివేదిక రూపంలో తయారుచేసి గ్రామస్థాయిలో మండల స్థాయిలో చైతన్య సదస్సులు నిర్వహిస్తామని వారు అన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంత భూములు ఆక్రమణ ఉద్యోగ రిజర్వేషన్లు పెదవాగు ప్రాజెక్టు కు సంబంధించినటువంటి విషయం నాన్ ఏజెన్సీ అని కేసులు పెట్టిన విషయం షెడ్యూల్ ప్రాంత చట్టాల అమలు విషయం తదితరకు సంబంధించినటువంటి అనేక విషయాలు మీద చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కురసం రామారావు, మహిళ నాయకులు రాలు సరోజిని వెంకటరమణ ఆదివాసి ఆదిమ తెగల సంఘం నాయకులు సోయం కన్న రాజు ఆదివాసీ నాయక్ పోడు సేవా సంఘం నాయకులు తాళ్ల దుర్గయ్య ,ఆదివాసి అంగన్వాడి యూనియన్ సంఘం నుండి వగ్గల సరోజిని, వెంకటరమణ,లక్ష్మీ,తుడుం దెబ్బ సంఘం నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులు దార బోయిన రమేష్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంబళ్ల రవి, దమ్మపేట మండల అధ్యక్షులు సున్నం శ్రీనివాస్, ఆదివాసి సేన వగ్గల వెంకటేష్, సొందేం సుమన్ బాబు,కురుసం బాబూరావు, శెట్టిపల్లి శ్రీను, సోడే శ్రీను,కొడిమే కన్నారావు,తోలెం శ్రీను, ఆదివాసీ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ సంఘం కోర్స లక్ష్మీ,సునీత,ఆదివాసి మహిళ సేన నుండి బేతి నాగలక్ష్మి, కోర్స సునీత,వీరమ్మ,ఆదివాసి ఆయా యూనియన్ నుండి శ్రీదేవి,లక్ష్మి ఆదివాసి నిరుద్యోగ సంఘం నుండి సోయం మోహన్ భాస్కర్,తెలంగాణ ఆదివాసి ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ వాసం వెంకటేశ్వర్లు,కారం బొజ్జి, అలాగే జాక్ నాయకులు నరసింహారావు పోడియం ప్రసాద్, చిరుమప్ప కొండ్రు రాములు రామకృష్ణ కారం శివ అలాగే కొండ రెడ్ల సేవా సంఘం,ఏటిఏ, ఏటీఫ్ ఇంకా 18 సంఘాల నాయకులు జేఏసీలో పాల్గొనీ తీర్మానాలు చేశారు.








# అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం ప్రారంభం

పెబ్బేరు,(ఆకాంక్ష న్యూస్) : శబరిమల అయ్యప్పస్వామి అనుగ్రహం కోసం ప్రతి ఏటా "కార్తీక్ మాస పర్వదినం" పురస్కరించుకొని అయ్యప్ప స్వామి దీక్షలు ప్రారంభమవుతాయి. దీక్ష స్వీకరించిన స్వాములకు ఆలయ కమిటీ సభ్యులు వసతులు సమకూరుస్తారు. అందులో భాగంగానే వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారణ స్వీకరించిన స్వాములకు బుధవారం నుంచి "మకర జ్యోతి" జనవరి 14వతేది వరకు "నిత్య అన్నదానం" ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యుల సౌజన్యంతో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వాములకు ఆలయ కమిటీ సభ్యులు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే అయ్యప్ప స్వాములకు కూడా అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఆటలు ఎంతో ప్రాముఖ్యం కమిషనర్



(ఆకాంక్ష న్యూస్) : గురజాల డివిజన్స్థాయిలో గురజాల ఎమ్మెల్యే యరపతినేనిఆశీస్సులతో దాచేపల్లి హైస్కూల్లో వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దాచేపల్లి మున్సిపల్ కమిషనర్ జి వెంకటేశ్వర్లు అలాగే స్కూల్ హెచ్ఎం సాంబయ్య విద్యా కమిటీ చైర్మన్ హఫీస్ చేతులమీదుగా క్రీడాపోటీలను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు పోటీలు కూడా ఎంతో ప్రాముఖ్యమని ఆటల పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆటల ద్వారా పోటీల్లో గెలుపొంది మంచి పేరు తీసుకురావాలని సందర్భంగా తెలియజేశారు అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఆటల పోటీలకు సహకరించిన ఎమ్మెల్యే యరపతినేనికి కూటమినాయకులకు మరియు ప్రధానోపాధ్యాయులకు పిడి మాస్టర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్ ల నుంచి విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# వాగు వద్ద రాకపోకలకు అంతరాయం



అనంతసాగరం, (ఆకాంక్ష న్యూస్) : అనంతసాగరం మండలంలో భారీ వర్షాలు కారణంగా ముత్తుకూరు వాగు వద్ద రాకపోకలకు అంతరాయం కలగడంతో ఆ ప్రాంతాన్ని ఎంపీడీవో, పరిశీలించారు. పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉంచి ఎవరూ ప్రవాహంలో దిగకుండా జాగ్రత్తలు చేపట్టడం జరిగింది. అదేవిధంగా రేవూరు ఎస్సీ కాలనీ నందు నిలిచి ఉన్న నీటిని కొమ్మలేరు వాగు కు మళ్ళించారు. పంచాయతీ కార్యదర్శి రమణ రావు, వీఆర్వో విష్ణువర్ధన్ పర్యవేక్షించారు. జెసిబి ద్వారా జరుగుతున్న పనులను ఈ సందర్భంగా ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ వరకు భారీ వర్ష సూచన ఉన్నందున జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం అందరూ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, మరియు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. లోతట్టు ప్రాంతాలలో నివాసాలలో నీరు చేరకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తినప్పుడు తహసిల్దారు, ఎంపీడీవో, స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు తప్పనిసరిగా తెలియచేసి నష్ట నివారణ చర్యలు చేపట్టుటకు సహకరించవలసినదిగా కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు నాయకుల సహకారంతో అత్యవసర పరిస్థితులలో పునరావాసం ఏర్పాటు చేయడం కానీ, అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నవారికి మందుల పంపిణీ, కాచి చల్లార్చిన నీటిని తాగే విధంగా అవగాహన కల్పించడం మొదలైన చర్యలు చేపట్టవలసినదిగా అందరూ సచివాలయ సిబ్బందిని కోరారు. సోమశిల ప్రాజెక్టు నుండి నీటి విడుదల అధికంగా ఉన్నందున నదీ పరివాహక ప్రాంతంలోని ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయవలసినదిగా సిబ్బందిని కోరారు.

# వైరా పట్టణంలో ఎస్.ఆర్. శంకరన్ జయంతి, స్వేరోస్ డే వేడుకలు ఘనంగా



వైరా,(ఆకాంక్ష న్యూస్) : వైరా పట్టణంలో ఎస్.ఆర్. శంకరన్ జయంతి మరియు స్వేరోస్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వేరో సభ్యులు ఎస్.ఆర్. శంకరన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వేరో తాత్విక స్ఫూర్తిని, సేవా భావాన్ని చర్చిస్తూ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్వేరో నాయకులు యాడ్ పార్క్ రాము, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఐ. వెంకటేష్, వైరా ప్రతినిధి తగరం శ్రీకాంత్, సత్తుపల్లి నియోజకవర్గ కార్యదర్శి కే. వెంకటేష్, నాయకులు సురేష్, శివ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వేరో నాయకులు మాట్లాడుతూ ఎస్.ఆర్. శంకరన్ సేవలను స్మరించుతూ, డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ స్ఫూర్తితో స్వేరో విలువలను కొనసాగించాలనే ప్రతిజ్ఞ చేశారు.

# కేడిపల్లి వెంగమ నాయుడుపల్లి మధ్య కొత్తపల్లి గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి

అనంతసాగరం,(ఆకాంక్ష న్యూస్) : నెల్లూరు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు కాలువలు అలుగులు ఉధృతముగా ప్రవహిస్తూ గ్రామాల మధ్య రాకపోకలు స్తంభిచాయి.అనంతసాగరం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం దగ్గర అలుగు ఉదృతంగా ప్రవహించుట వలన లోతట్టు ప్రాంతాలు కచ్చిరిదేవరాయపల్లి, వెంగంనాయుడుపల్లి గ్రామంలోని ప్రజలకు రాకపోకలు స్తంభించాయి. నిత్యావసర సరుకులు, వంట గ్యాస్ లేక ఇబ్బంది పడుతున్నారు. ఏ వస్తువు కావాలన్నా అనంతసాగరం లేక ఆత్మకూరు వెళ్ళి తెచ్చుకోవాలి. కొత్తపల్లి దగ్గర అలుగు పంట పొలాలు నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. అట్లే ఆత్మకూరు – అనంతసాగరం మధ్య పాతదేవరాయపల్లి దగ్గర బ్రీడ్జీ కృంగుటవలన ఆత్మకూరు అనంతసాగరం సోమశిలకు బస్సులు రాక వర్షంలో ప్రయాణికులు చాలా ఇబ్బందుల్లు పడుతున్నారు.



# ఆరోగ్యం

## జిమ్ వద్దు, కఠిన ఆహారం వద్దు..డుబ్రో డైట్‌తో కొద్ది రోజుల్లోనే బరువు తగ్గండి!





ప్రస్తుతం చాలామందిని వేధిస్తున్న పెద్ద సమస్య అధిక బరువు. దీంతో బరువు తగ్గేందుకు చాలామంది రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. ఫుడ్ తినడం తగ్గించడం, జిమ్ లో గంటల సేపు గడపడం, వాకింగ్ ఇలాంటి అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే ఎన్ని ప్రయత్నాలు చేసినా కొందరికి బరువు తగ్గడం కలగానే మిగిలిపోతుంది. అయితే మీకు కూడా ఇలాంటి అనుభవమే ఎదురవుతుందా? జిమ్‌లో గంటల తరబడి కష్టపడినా, యోగా చేసినా, ప్రత్యేకమైన ఆహారాలు తీసుకున్నా ఆశించిన ఫలితం కనిపించలేదా? అయితే డుబ్రో డైట్ ఫాలో అవ్వండి. కొద్ది రోజుల్లోనే బరువు తగ్గిపోవడం గ్యారెంటీ.

డుబ్రో డైట్ అంటే ఏంటీ

అమెరికన్ నటి హీథర్ డుబ్రో, ఆమె భర్త ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ టెర్రీ డుబ్రో 'డుబ్రో డైట్'అనే ప్రత్యేకమైన ఆహారాన్ని తీసుకొచ్చారు. ఈ డైట్ తో బరువు తగ్గొచ్చని వాళ్లు చెబున్నారు. ఈ డైట్ ముఖ్య సూత్రం ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ అంటే ఒక నిర్దిష్ట టైం దాకా ఫుడ్ తినకుండా ఉండాలి. వారు చెప్పేదాని ప్రకారం ఈ డైట్ కేవలం బరువు తగ్గించడమే కాకుండా చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది.

డుబ్రో డైట్ మూడు విభిన్న దశల్లో ఫస్ట్ స్టేజ్ - జంప్ స్టార్ట్ బరువు తగ్గించే ప్రయాణానికి ఇది తొలి అడుగు. ఈ దశలో ఆహార నియమాలు చాలా కఠినంగా ఉంటాయి. మీరు రోజుకు కేవలం రెండుసార్లు మాత్రమే భోజనం చేయాలి. మొదటిది 16 గంటల ఉపవాసం తర్వాత.. రెండవది మొదటి భోజనం తర్వాత 8 గంటలకు. ఈ సమయంలో మీ శరీరం ఎనర్జీ కోసం నిల్వ ఉంచిన కొవ్వును వినియోగించడం ప్రారంభిస్తుంది..తద్వారా మీరు చాలా త్వరగా బరువు తగ్గుతారు. అయితే ఈ దశలో చాలా మందికి తీవ్రమైన ఆకలి, నీరసం, చిరాకు వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. కాబట్టి మీ శరీరాన్ని దీనికి మానసికంగా సిద్ధం చేసుకోవడం ముఖ్యం.

## తమిళనాడు స్పెషల్ దిండిగల్ చికెన్ బిర్యానీ






మనదేశంలో ముఖ్యంగా సౌతిండియాలో బిర్యానీకి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఒక్కో ప్రాంతానిది ఒక్కో ప్రత్యేక రుచి, తయారీ విధానం. అలాగే తమిళనాడు రాష్ట్రంలోని దిండిగల్ పట్టణానికి చెందిన బిర్యానీ తన ప్రత్యేకమైన రుచితో చాలా ఫేమస్ అయ్యింది. దీనిని దిండిగల్ తలప్పకట్టి బిర్యానీ అని కూడా అంటారు. ఈ బిర్యానీ ఇతర బిర్యానీల కంటే భిన్నంగా ఉండటానికి కొన్ని ప్రత్యేక కారణాలు ఉన్నాయి. ఈ బిర్యానీ తయారీలో ప్రధానంగా ఉపయోగించేది సీరగా సంబా అనే చిన్న గింజలు కలిగిన సుగంధ భరితమైన బియ్యం రకం. ఈ బియ్యం దిండిగల్ ప్రాంతానికి ప్రత్యేకమైనది,దీని వలన బిర్యానీకి ఒక ప్రత్యేకమైన రుచి, ఆకృతి వస్తుంది. ఇతర దక్షిణ భారతీయ బిర్యానీల మాదిరి కాకుండా దిండిగల్ బిర్యానీలో కారం తక్కువగా ఉంటుంది. ఈ బిర్యానీని సాధారణంగా కుక్కర్ లో లేదా మట్టి కుండలో దమ్ పద్ధతిలో తయారుచేస్తారు. ఇది సుగంధ ద్రవ్యాలు, మాంసం రుచి బియ్యంలోకి పూర్తిగా ఇంకిపోయేలా చేస్తుంది. దిండిగల్ చికెన్ బిర్యానీని మీ ఇంట్లోనే తయారుచేసుకోడానికి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

కావలసిన పదార్థాలు -చికెన్ - 500 గ్రాములు -సీరగా సంబా బియ్యం - 2 కప్పులు -చిన్న ఉల్లిపాయలు - 200 గ్రాములు -టొమాటోలు - 2 -పచ్చిమిర్చి - 3-4 -అల్లం వెల్లుల్లి పేస్ట్ - 2 టేబుల్ స్పూన్లు -పెరుగు - 1/2 కప్పు -నిమ్మరసం - 1 టేబుల్ స్పూన్ -కొత్తిమీర - 1/4 కప్పు -పుదీనా - 1/4 కప్పు -నూనె లేదా నెయ్యి - 4 టేబుల్ స్పూన్లు -ఉప్పు - రుచికి సరిపడా -నీరు - 4 కప్పులు -ధనియాలు - 2 టేబుల్ స్పూన్లు -జీలకర్ర - 1 టీ స్పూన్ -సోంపు - 1 టీ స్పూన్ -లవంగాలు - 4-5 -యాలకులు - 3-4 -దాల్చిన చెక్క - 1 చిన్న ముక్క -నల్ల మిరియాలు - 1/2 టీ స్పూన్ -కల్పాసి (రాతి పువ్వు) - 1 చిన్న ముక్క

తయారీ విధానం -ముందుగా సీరగా సంబా బియ్యంను శుభ్రంగా కడిగి కనీసం 30 నిమిషాలు నానబెట్టాలి. -తర్వాత స్టవ్ మీద ఒక పాన్ పెట్టి అందులో ధనియాలు, జీలకర్ర, సోంపు, లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క, నల్ల మిరియాలు, కల్పాసి వేసి దోరగా వేయించుకోవాలి. చల్లారిన తర్వాత మెత్తని పొడిగా చేసుకోవాలి. -ఒక గిన్నెలో చికెన్ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్ట్, పెరుగు, నిమ్మరసం, తయారుచేసిన మసాలా పొడిలో సగం, కొద్దిగా ఉప్పు వేసి బాగా కలిపి కనీసం ఒక గంటసేపు నానబెట్టాలి. -తర్వాత ఒక మందపాటి అడుగు కలిగిన కుక్కర్ లేదా పాత్రలో నూనె లేదా నెయ్యి వేడి చేయాలి. అందులో సన్నగా తరిగిన చిన్న ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. తర్వాత పచ్చిమిర్చి వేసి కొద్దిగా వేయించాలి. ఆ తర్వాత సన్నగా తరిగిన టొమాటోలు వేసి మెత్తగా ఉడికించాక నానబెట్టిన చికెన్ ముక్కలు వేసి బాగా కలిపి 5-7 నిమిషాలు ఉడికించాలి. -ఇప్పుడు ఇందులో మిగిలిన మసాలా పొడి,కొత్తిమీర తరుగు, పుదీనా తరుగు, నానబెట్టిన బియ్యం నుండి నీరు వడగట్టి చికెన్ మిశ్రమంలో వేసి కలపాలి. రుచికి సరిపడా ఉప్పు,నాలుగు కప్పుల నీరు పోసి ఒకసారి బాగా కలపాలి. -కుక్కర్ అయితే మూత పెట్టి 2-3 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. పాత్ర అయితే మూత పెట్టి నీరు పూర్తిగా ఇంకిపోయే వరకు, బియ్యం మెత్తగా ఉడికే వరకు తక్కువ మంటపై ఉడికించాలి. -ఉడికిన తర్వాత వెంటనే మూత తీయకుండా 5-10 నిమిషాలు అలానే ఉంచాలి. -చివరగా కొత్తిమీరతో గార్నిష్ చేసి రైతాతో లేదా ఉల్లిపాయలతో సర్వ్ చేసుకోవమే. అంతే దిండిగల్ బిర్యానీ రెడీ.

## సమ్మర్ స్పెషల్ లడ్డు..



సమ్మర్ లో శరీరానికి చల్లదానాన్ని ఇచ్చే పదార్థాలు తినాలని డాక్టర్లు,నిపుణులు సూచిస్తుంటారు. ఈ క్రమంలో పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు సహా శరీర వేడిని తగ్గించి ఒంటికి చలువచేసే అనేక రకాల ఆహారాలను తీసుకుంటుంటారు. అయితే సమ్మర్ లో ఇంట్లోనే ఈజీగా తయారుచేసుకునే ఓ లడ్డూ తింటే శరీర వేడి మొత్తం దిగిపోయి ఒంటికి చలువ చేస్తుంది. పిల్లలకు కూడా ఇది నచ్చుతుంది. బార్లీ,అవిసె గింజలతో ఈ లడ్డూ తయారుచేస్తారు. సమ్మర్ స్పెషల్ లడ్డూని ఇంట్లో తయారుచేసుకోడానికి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

సమ్మర్ స్పెషల్ బార్లీ లడ్డూ తయారీకి కావాల్సిన పదార్థాలు -బార్లీ గింజలు -అవిసె గింజలు -నెయ్యి -బాదంపప్పు -జీడిపప్పు -పల్లీలు -ఏలకులు -బెల్లం

సమ్మర్ స్పెషల్ బార్లీ లడ్డూ తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 1 కప్పు బార్లీ గింజలు వేసి తక్కువ మంట మీద కలుపుతూ వేయించుకోవాలి. బ్రౌన్ కలర్ లోకి మారిన తర్వాత వాటిని పక్కనపెట్టి పూర్తిగా చల్లారనివ్వాలి. -తర్వాత స్టవ్ మీద పాన్ లో 1కప్పు పల్లీలు వేసి వేయించి వీటిని కూడా పక్కనపెట్టుకోండి. -తర్వాత స్టవ్ మీద పాన్ లో పావు కప్పు అవిసె గింజలు వేసి 2 నిమిషాలు వేయించుకోవాలి. వీటిని వేయించిన పల్లీలలో వేసి పూర్తిగా చల్లారనివ్వాలి. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ లో 1 టేబుల్ స్పూన్ నెయ్యి వేడి చేసి ఇందులో 15-20 బాదంపప్పులను ముక్కలుగా కట్ చేసి వేసి వేయించుకోవాలి. బాదంపప్పు ముక్కలు సగం వరకు వేగాక ఇందులో 20 జీడిపప్పు ముక్కలు కూడా వేసి బాగా ఎర్రగా వేయించుకొని వీటిని ఓ గిన్నెలోకి తీసుకొని పక్కనపెట్టుకోండి.

-వేయించిన బార్లీ గింజలు పూర్తిగా చల్లారిన తర్వాత వాటిని మిక్సీ గిన్నెలో వేసి ఇందులోనే 4 ఏలకులు వేసి మధ్య మధ్యలో ఆపుకుంటూ వీలైనంత మెత్తగా గ్రైండ్ చేశాక ఇందులోనే వేయించిన పల్లీలు,అవిసె గింజలు కూడా వేసి మళ్లీ గ్రైండ్ చేసుకోవాలి. ఈ పొడిని ఓ గిన్నెలో లేదా పాన్ లో వేసి ఇందులోనే ముప్పావు కప్పు బెల్లం తరుము వేసి బాగా కలిపి ఈ పొడిని మళ్లీ గ్రైండ్ చేసుకోవాలి. -గ్రైండ్ చేసిన పొడిని ఓ గిన్నెలో వేసి ఇందులోనే వేయించిన జీడిపప్పు,బాదం ముక్కలు వేసి బాగా కలిసేలా కలుపుకోవాలి. తర్వాత పిండిలో కొంచెం కొంచెంగా నెయ్యి వేసుకుంటూ లడ్డూలా మీకు నచ్చిన సైజులో చేసుకోండి. అంతే సమ్మర్ స్పెషల్ బార్లీ లడ్డు రెడీ.

## గుజరాతీ స్పెషల్ దహీ కిచిడి..



గుజరాతీలు తరచుగా ఇంట్లో దహీ కిచిడీ చేసుకుంటుంటారు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. సులభంగా జీర్ణమయ్యే మరియు పోషకాలు సమృద్ధిగా ఉండే వంటకం. ఒక్కసారి టేస్ట్ చేస్తే మళ్లీ మళ్లీ అదేచేసుకొని తింటుంటారు. ఎన్ని నెలలు అయినా ఇదే మళ్లీ మళ్లీ చేసుకొని రోజూ తింటుంటారు. అయితే దీనిని తయారుచేయడం కూడా చాలా సింపుల్. బ్యాచిలర్స్ కూడా చాలా ఈజీగా దీనిని తయారుచేసుకోవచ్చు. ప్రత్యేకించి జ్వరం వచ్చినప్పుడు, కడుపు సరిగా లేనప్పుడు లేదా తేలికపాటి ఆహారం తీసుకోవాలనిపించినప్పుడు ఇది బెస్ట్ ఆప్షన్. గుజరాత్ స్పెషల్ దహీ కిచిడిని మీ ఇంట్లోనే ఈజీగా తయారుచేసుకోడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి. దహీ కిచిడి తయారీ విధానం -బియ్యం -పెసరపప్పు -ఉప్పు -పెరుగు -పచ్చిమిర్చి -టమాటో -ఉల్లిపాయ -పసుపు -మిరియాలు -జీలకర్ర -కరివేపాకు -ఇంగువ -కొత్తిమీర -నెయ్యి -నిమ్మరసం -జీలకర్ర పొడి

దహీ కిచిడి తయారీ విధానం -ముందుగా 1 కప్పు బియ్యాన్ని గంట సేపు నానబెట్టాలి. 1 టేబుల్ స్పూన్ల పెసరపప్పుని 1 గంట సేపు నానబెట్టాలి. -తర్వాత స్టవ్ మీద కుక్కర్ పెట్టి అందులో నానబెట్టిన బియ్యం,నానబెట్టిన పెసర పప్పు,3 కప్పుల నీళ్లు, పావు టీస్పూన్ పసుపు, రుచికి సరిపడా ఉప్పు వేసి కుక్కర్ మూత పెట్టేసి 4-5 విజిల్స్ వచ్చేదాకా ఉడకనివ్వాలి. -తర్వాత స్టీమ్ అంతా పోయాక మూత తీసి ఉడికిన అన్నాన్ని మాష్ చేసి పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు మరో గిన్నెలో ముప్పావుకప్పు పుల్లని పెరుగు, 3 పచ్చిమిర్చి పేస్ట్ వేసి బాగా కలపండి. -చిలికిన పెరుగులో ముప్పావు కప్పు నీళ్లు పోసి బాగా కలపండి. తర్వాత ఇందులో పూర్తిగా చల్లారిన కిచిడి వేసి బాగా కలుపుకొని పక్కనపెట్టుకోండి.

-తర్వాత తాళింపు కోసం స్టవ్ మీద బాండీ లేదా గిన్నె పెట్టి అందులో అర టేబుల్ స్పూన్ నెయ్యి వేడి చేసి అందులో అర టీస్పూన్ మిరియాలు వేసి అవి చిట్లినాక అరటీస్పూన్ జీలకర్ర వేసి చిట్లనిచ్చాక,కరివేపాకు,చిటికెడు ఇంగువ, ఒకటిన్న టేబుల్ స్పూన్ అల్లం తరుగు వేసి వేయించాలి. -వేగిన తాళింపును కిచిడీలో వేసి కలిపేయండి. అంతే గుజరాతీ స్పెషల్ దహీ కిచిడి రెడీ. దీనిమీద కొంచెం కొత్తిమీర తరుగు వేసి కలిపి పక్కనపెట్టుకోండి. -తర్వాత ఓ గిన్నెలో ఒక కప్పు సన్నని టమాటో తరుగు, అదే కప్పుతో సప్పని ఉల్లిపాయ తరుగు, కొద్దిగా నిమ్మరసం, పావు టీస్పూన్ జీలకర్ర పొడి వేసి, కొద్దిగా ఉప్పు, కొంచెం చక్కెర, కొంచెం కొత్తిమీర తరుగు వేసి కలుపుకోండి. దీనిని కిచిడితో కలిపి తింటుంటే ఆ మజానే వేరు.

# సినిమా న్యూస్



# వరప్రసాద్ సెట్ లో పెళ్లి కాని ప్రసాద్..!

అనిల్ రావిపూడి డైరెక్షన్ లో మెగాస్టార్ చిరంజీవి లీడ్ రోల్ లో వస్తున్న సినిమా మన శంకర వర ప్రసాద్. ఈ సినిమాలో నయనతార హీరోయిన్ గా నటిస్తుంది. సినిమాకు భీంస్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నాడు. ఇప్పటికే మన శంకర వరప్రసాద్ గారు నుంచి వచ్చిన టీజర్ తో పాటు మీసాల పిల్ల సాంగ్ చార్ట్ బస్టర్ గా నిలిచింది. ఈ సినిమాలో చిరంజీవిని వింటేజ్ కామెడీ టైమింగ్ తో చూపించే ప్రయత్నం చేస్తున్నాడట అనిల్ రావిపూడి. ఐతే మన శంకర వరప్రసాద్ సినిమాలో విక్టరీ వెంకటేష్ క్యామియో కూడా ఉంటుందని తెలుస్తుంది. అనిల్ రావిపూడి వెంకటేష్ కాంబినేషన్ లో 3 సూపర్ హిట్ సినిమాలు.. సినిమాలో వెంకటేష్ రోల్ ఏంటన్నది తెలియదు కానీ చిరంజీవి, వెంకటేష్ ఇద్దరు స్క్రీన్ మీద అలా మెరిసే సీన్స్ అన్నీ నెక్స్ట్ లెవెల్ అనిపిస్తాయట. అనిల్ రావిపూడి వెంకటేష్ కాంబినేషన్ లో 3 సూపర్ హిట్ సినిమాలు వచ్చాయి. ఈ సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. వెంకటేష్ సెంటిమెంట్ ని చిరంజీవి సినిమాకు వాడేస్తున్నాడు అనిల్ రావిపూడి. మన శంకర వర ప్రసాద్ సినిమా షూటింగ్ లో సోమవారం నుంచి వెంకటేష్ పాల్గొన్నారు.వర ప్రసాద్ కోసం పెళ్లికాని ప్రసాద్ అదే మన విక్టరీ వెంకటేష్ సర్ ప్రైజ్ ఇవ్వనున్నారు. ఐతే అనిల్ రావిపూడి చిరంజీవి, వెంకటేష్ తో ఒక సాంగ్ కూడా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది. ఈ సాంగ్ కచ్చితంగా కొన్నాళ్ల పాటు గుర్తుండిపోయేలా ఉంటుందని చెప్పొచ్చు. దశాబ్దాలుగా సోలో సినిమాలతో ఫ్యాన్స్ ని అలరిస్తూ వచ్చిన చిరంజీవి, వెంకటేష్ మొదటిసారి కలిసి ఒక సినిమా



చేస్తున్నారు. అఫ్కోర్స్ వెంకటేష్ చేసేది క్యామియో రోల్ అయినా కూడా కచ్చితంగా మన శంకర వరప్రసాద్ గారు మీద ఇంపాక్ట్ చూపించే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు. మన శంకర వరప్రసాద్ గారు సినిమాను సంక్రాంతి బరిలో దింపుతున్నారు మేకర్స్. సినిమాను పండగ వైబ్ ని డబల్ చేసేలా అనిల్ ప్లాన్ చేస్తున్నాడు. చిరంజీవి సినిమాలో వెంకటేష్ క్యామియో కచ్చితంగా ఇలాంటి కాంబినేషన్స్ ని మళ్లీ మళ్లీ చేసేలా మంచి జోష్ ఇస్తుందని చెప్పొచ్చు. చిరంజీవి తో నయనతార జత కడుతున్న ఈ సినిమా మ్యూజిక్ పరంగా కూడా అదిరిపోతుందని తెలుస్తుంది. మన శంకవర ప్రసాద్ గారులో క్యామియో ఇస్తున్న వెంకటేష్ నెక్స్ట్ త్రివిక్రం తో సినిమా షూటింగ్ మొదలు పెట్టాడు. హారిక హాసిని బ్యానర్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తుంది.

# రిస్క్ చేయాలని డిసైడైన జాన్వీ కపూర్



ఎవరికైనా సక్సెస్, ఫెయిల్యూర్లు సహజం. అయితే సక్సెస్ ఎవరికైనా కిక్కిస్తే ఫెయిల్యూర్ మాత్రం చాలా డిజప్పాయింట్ చేస్తుంది. అయితే కొందరు మాత్రం ఫెయిల్యూర్ ను దృష్టిలో పెట్టుకుని, మళ్లీ అలాంటివి రాకుండా జాగ్రత్త పడితే, ఇంకొందరు మాత్రం ఫెయిల్యూర్ వచ్చినంత మాత్రాన దిగులు పడుతూ కూర్చుంటే ఎలా అని కెరీర్లో ముందుకెళ్తూ ఉంటారు. జాన్వీ కపూర్ ఇందులో ఆఖరి కోవలోకి వస్తుంది. అతిలోక సుందరి శ్రీదేవి కూతురిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ, తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్ గా జాన్వీ నుంచి వచ్చిన పరమ్ సుందరి, సన్నీ సంస్కారీ కీ తులసీ కుమారి సినిమాలు బాక్సాఫీస్ వద్ద అనుకున్న ఫలితాల్ని అందుకోలేకపోయాయి. అయినప్పటికీ జాన్వీ కృంగి పోలేదు. ఆ సినిమాలు ఫ్లాప్ అయినా జాన్వీ మాత్రం తర్వాతి సినిమాను లైన్ లో పెట్టి అందరికీ షాకిచ్చింది. టైగర్ ష్రాఫ్, లక్ష్య ప్రధాన పాత్రల్లో కరణ్ జోహార్ నిర్మాణంలో ఓ కొత్త యాక్షన్ డ్రామాకు జాన్వీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే జాన్వీ ఈ సినిమా ఒప్పుకోవడానికి కారణం.. తాను కేవలం రొమాంటిక్ సినిమాలు మాత్రమే కాదు, ఏ జానర్ సినిమాలైనా చేయగలనని నిరూపించుకోవాలనుకోవడం. రాజ్ మెహతా దర్శకత్వంలో రానున్న ఈ సినిమా యాక్షన్, రివెంజ్, ఇంటెన్స్ డ్రామాతో రూపొందనుందని వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాదు, ఈ మూవీలో జాన్వీకి చాలా స్ట్రాంగ్ రోల్ దక్కిందని, ఈ సినిమా ద్వారా తన ఎనర్జీ, ఎమోషన్, స్క్రీన్ ప్రెజెన్స్ ను మరింత బలంగా చూపించే అవకాశముందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఫ్యాన్స్ మాత్రం టైగర్ ష్రాఫ్, లక్ష్యతో జాన్వీ కెమిస్ట్రీ ఎలా ఉంటుందోనని డిస్కస్ చేసుకుంటున్నారు.

# రౌడీ జనార్ధన్ లో రౌడీ రాణిలా!



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రవి కిరణ్ దర్శకత్వంలో రౌడీ జనార్ధన్ రెగ్యులర్ షూటింగ్ మొదలైన సంగతి తెలిసిందే. టైటిల్ కి తగ్గట్టే విజయ్ రోల్ సినిమాలో ఉంటుందని ప్రచారం జరుగుతోంది. భారీ మాస్ టచ్ ఇస్తూ ఆ పాత్రను డిజైన్ చేసినట్లు వినిపిస్తోంది. సెట్స్ నుంచి ఏవైనా లీక్స్ వస్తే పాత్రకు సంబంధించి మరింత అప్ డేట్ తెలిసే అవకాశం ఉంటుంది. మరి హీరోయిన్ సంగతేంటి? అంటే హీరోయిన్ గా ఇప్పటికే కీర్తి సురేష్ ఫిక్సైంది. అయితే ఆమె పాత్ర ఎలా ఉంటుందన్నది బయటకు రాలేదు. ఈ నేపథ్యంలో చిత్ర వర్గాల నుంచి ఆ పాత్ర కూడా అంతే మాస్ గా ఉంటుందనే లీక్ అందింది.

కళావతి కోరిక తీరేలా: జనార్ధన్ రౌడీ అయితే ? కీర్తి సురేష్ రోల్ రౌడీ రాణిలా ఉంటుందంటున్నారు. కీర్తి సురేష్ మునుపెన్నడు పోషించని ఓ డిఫరెంట్ పాత్రగా ప్రచారం జరుగుతోంది. మరి ఇందులో నిజాలు తేలాల్సి ఉంది. కీర్తి సురేష్ ఇంత వరకూ మాస్ పాత్రలు పోషించింది లేదు. క్లాసిక్ రోల్స్ లో మాత్రమే కనిపించింది. కానీ ఆఫ్ ది స్క్రీన్ లో కీర్తి సురేష్ మాస్ డైలాగ్ లతో తనలో ఆ రకమైన ఫ్యాషన్ ని బయట పెట్టే ప్రయత్నం చేస్తుంటుంది. తెరపై అలా కనిపించాలి...ఇలా కనిపించాలి? అన్న సందర్భంలో రౌడీ రాణిలా కూడా కనిపించాలని ఉందని ఓ సారి ఓపెన్ అయింది.

కీర్తి ఇమేజ్ మారేలా: %-%రౌడీ జనార్ధన్%-% లో అదే తరహా రోల్ అయితే అమ్మడి కోరిక తీరినట్లే. ఆ వివరాలు తెలియాలంటే మరింత సమయం పడుతుంది. ఇటీవలే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. ప్రస్తుతం కోలీవుడ్ లో %-%రివాల్వర్ రీటా%-% అనే లేడీ ఓరియేంటెడ్ చిత్రంలో నటిస్తోంది. ఇందులోనూ అమ్మడి పాత్ర మాస్ గా ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. కథ అంతా ఆ పాత్ర చుట్టూనే తిరుగుతుంది. కాబట్టి ఆ పాత్ర ఆద్యంత ఆసక్తికరంగా మలుస్తారు. ఈ రెండు చిత్రాల రిలీజ్ తర్వాత కీర్తిపై ఉండే ఇమేజ్ కోణం కూడా మారుతుందేమో. కీర్తి సురేష్ అంటే ఇప్పటి వరకూ క్లాసిక్ హీరోయిన్ గానే చూస్తున్నారు.

భారీ సక్సస్ అనివార్యమే: క్లాస్ రోల్స్..రొమాంటిక్ పాత్రలతోనే ప్రేక్షకుల్ని అలరించింది. అలాంటి నటిలో మాస్ కోణాన్ని తట్టి లేపేఓ ప్రయత్నం జరుగుతుంది. మరేం జరుగుతుందన్నది చూడాలి. ఈ బ్యూటీకి సక్సెస్ అనివార్యమైన సమయమే. సినిమాలు చేస్తున్నా? ఫలితాలు ఆశించిన విధంగా రావడం లేదు. లక్కీగా అవకాశాలైతే అందుకుంటుంది గానీ భారీ సక్సస్ లు అందుకోవడంలో మాత్రం ఇప్పటి వరకూ వెనుకబడే ఉంది. అమ్మడి కెరీర్ మొత్తం చెవక్ చేస్తే %-%మహానటి%-% తప్ప మరే సినిమా కనిపించడం లేదు. అదే ఇమేజ్ తో ఇప్పటికీ ఛాన్సులందుకుంటుంది.

# నేను మహిళగా మారిన రోజు అది: ప్రియాంక చోప్రా

గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా ఏం చేసినా అది ప్రత్యేకంగా ఉంటుంది. భర్త, పిల్లలు, కుటుంబంతో విదేశీ బీచ్ లలో చిలౌట్ చేస్తున్నా లేదా రెడ్ కార్పెట్ ఈవెంట్లలో క్యాట్ వాక్ లు చేసినా, న్యూయార్క్ వీధుల్లో అప్రయత్నంగా షికార్లు చేసినా.. ప్రతిసారీ సందర్భానికి తగ్గట్టుగా తన లుక్‌తో మైమరిపిస్తుంది. అంతర్జాతీయ రెడ్ కార్పెట్ ఈవెంట్లలో పీసీ ఫ్యాషన్ సెన్స్ పరంగా విఫలం కాలేదు. పీసీ లుక్ సెన్స్, ధరించిన ఆభరణాల గురించి విస్తృతంగా చర్చ సాగుతుంది. ముఖ్యంగా ప్రియాంక చోప్రా ఆభరణాల ఎంపికలు అందరి దృష్టిని ఆకర్షిస్తుంటాయి. లగ్జరీ జ్యువెలరీ బ్రాండ్ బల్గారి గ్లోబల్ అంబాసిడర్‌గా ఉన్న ప్రియాంక చోప్రా ఆభరణాలతో వ్యక్తిగత సంబంధం గురించి తాజాగా మాట్లాడింది. తాజా ఇంటర్వ్యూలో పీసీ తనను తాను మహిళగా ఆవిష్కరించుకున్న సందర్భం గురించి మాట్లాడింది. ప్రియాంక చోప్రా తన పారితోషికం అందుకున్న తర్వాత, మొదటగా రెండు క్యారెట్ల వజ్రాన్ని కొనుగోలు చేసానని తెలిపింది. అది కూడా తన మొదటి సినిమాకి అందిన పారితోషికాన్ని దాచుకుని ఖర్చు చేసిందట. నా వజ్రాలను నేను కొనుగోలు చేయడం అంటే నేను ఒక మహిళగా మారినట్టేనని నా తల్లి (మధు చోప్రా) చెప్పారని ప్రియాంక చోప్రా తెలిపింది. %--%నేను కొనుగోలు చేసిన మొదటి ముఖ్యమైన ఆభరణం రెండు క్యారెట్ల వజ్రం. ఇది నా కెరీర్ ఆరంభంలో .. నా మొదటి సంతకం నుంచి దాచుకున్న డబ్బు.. అని వెల్లడించింది. రెడ్ కార్పెట్ ఈవెంట్స్, సినిమా ప్రీమియర్ల కోసం ఆభరణాల ఎంపికకు వేరే ఏదైనా విధానం ఉందా? అని ప్రశ్నిస్తే... ధరించాలనుకున్న ఆభరణం ఎలాంటిదో ఎంపిక చేసుకున్న దుస్తులు నిర్ణయిస్తాయని వెల్లడించింది. 2019 కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో తెల్లటి టల్లే గౌనుతో అద్భుతమైన చోపార్డ్ డైమండ్ నెక్లెస్, చెవిపోగులను ధరించింది. అది ఆ సంవత్సరం



అత్యంత చర్చనీయాంశమైన లుక్స్‌లో ఒకటిగా మారింది. 2017 మెట్ గాలా ఈవెంట్ కోసం రాల్ఫ్ లారెన్ ట్రెంచ్ గౌను ధరించింది. 2023 మెట్ గాలాలో అరుదైన 11.16-క్యారెట్ పియర్-ఆకారపు నీలిరంగు వజ్రం, లగున బ్లూను కలిగి ఉన్న అద్భుతమైన బల్గారి నెక్లెస్ లను ధరించింది. ప్రియాంక ఫ్యాషన్ అండ్ ట్రెండ్స్ ని అనుకరించడంలో సుదీర్ఘ అనుభవం కలిగిన ఫ్యాషనిస్టా. అందాల రాణిగా యువతరం మనసుల్లో నిలిచి ఉండటానికి ఇది కూడా ఒక ప్రధాన కారణం.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com